

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



డిప్యూటీ స్పీకర్‌గా రఘురామ ఎన్నిక సంతోషకరం 9
- ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



## సమస్యలను, సవాళ్లను ఎదిరించి..
# పోరాడిన యోధుడు రఘురామ

- ఆర్ఆర్ఆర్‌లా సంచలనం సృష్టించాలి
- వేధింపులకు భయపడి ఉంటే నేడు ఈ స్థానానికి వచ్చేవారు కాదు
- గత పాలకులది ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదం
- అందుకు రఘురామ కస్టడీ టార్చర్ ఒక ఉదాహరణ
- ప్రశ్నించిన సొంత పార్టీ ఎంపీని హింసించిన ఘటన దేశ రాజకీయాల్లో మరొకటి లేదు
- రైలు బోగీ తగలబెట్టి ఎంపీని చంపాలని నాడు కుట్రపన్నారు
- రఘురామను నాడు రాష్ట్రానికి రానివ్వని వారు.. నేడు సభలోకి రాలేని, కూర్చోలేని పరిస్థితి
- ఇదే దేవుడు రాసిన స్క్రిప్ట్.. ప్రజాస్వామ్య గొప్పతనం
- ప్రతిపక్ష హోదా ప్రజలు ఇస్తే వచ్చేది, నాయకులు ఇచ్చేది కాదు
- శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన రఘురామ కృష్ణరాజును కుర్చీలో ఆశీనులను చేసిన సీఎం చంద్రబాబు, నేతలు

4

## డిప్యూటీ స్పీకర్‌గా రఘురామ కృష్ణరాజు 5

# గ్లోబల్ జాబ్ డెస్టినేషన్‌గా ఏపీ



- యువతకు ఉద్యోగాలు కల్పనే ప్రభుత్వ ప్రథమ లక్ష్యం
- యువతే మనకు ఆస్తి, ఉద్యోగాలు కల్పిస్తే సంపద సృష్టిస్తారు
- తద్వారా ఆదాయం పెరిగి ప్రజలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు
- రాష్ట్రంలో 22 లక్షల ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు కృషి
- ఇన్నోవేషన్ హబ్‌ల కోసం రూ.500 కోట్లతో కార్పస్ ఫండ్
- 175 ఇండస్ట్రియల్ పార్కులను ఇన్నోవేషన్ హబ్‌లతో అనుసంధానం చేస్తాం
- ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు రైతులు ముందుకొస్తే పెద్దఎత్తున ప్రోత్సాహం
- 3 ఏజెన్సీ జిల్లాలను ఆర్గానిక్ జోన్స్‌గా ప్రకటిస్తాం
- పారిశ్రామిక పాలసీలపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు

2

లోపలి పేజీల్లో..

**టీడీపీ కార్యకర్తనని తప్పుడు కేసులు**
- అప్పటి మంత్రి ఉషశ్రీ చరణ్ పెట్టించిన కేసులు కొట్టేయాలి
- గత ప్రభుత్వం తమకు అన్యాయం చేసిందంటూ కంప్యూటర్ టీచర్ల ఆవేదన
- అర్జీలు స్వీకరించిన కేంద్ర మాజీమంత్రి పనబాక, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన

8

**అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర బడ్జెట్**
- రాష్ట్రాన్ని పెట్టుబడుల గమ్యస్థానంగా మారుస్తున్న కూటమి ప్రభుత్వం
- మీడియాతో కేంద్ర మాజీమంత్రి పనబాక, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన

8

**వర్రాతో పోస్టులు పెట్టించింది తానేనని చెబితే.. 24 గంటల్లో జగన్ అరెస్ట్**
- జగన్ పనికిమాలిన సవాళ్లు మానుకోవాలి
- మహిళలను కించపరిచిన సోషల్ సైకోలను వెనకేసుకొస్తారా?
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజం

9

## భయం అనేది ఆర్ఆర్ఆర్ బయోడేటాలో లేదు

- యువ శాసనసభ్యులకు రఘురామకృష్ణరాజు ఆదర్శం
- సభలో మంచి చర్చ జరిగేందుకు సహకరించాలి
- డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన రఘురామకు మంత్రి లోకేష్ అభినందనలు

6



వైసీపీ పాలనలో ఐఐఐటీ విద్యార్థులకు..
## నాసిరకం ల్యాప్‌టాప్‌లు
- 90 రోజుల్లో దర్యాప్తు పూర్తిచేసి దోషులపై చర్యలు
- శాసనమండలిలో మంత్రి నారా లోకేష్

- వివరాలు 6లో..



## తూర్పు గోదావరి జిల్లాలో వైసీపీకి భారీ షాక్

- టీడీపీలో చేరిన ప్రముఖ పారిశ్రామికవేత్త, ప్రభుత్వ మాజీ సలహాదారు ఎస్.రాజీవ్ కృష్ణ
- పలువురు జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు కూడా
- పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్

7

# శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు

- ఆ తరువాతే చంద్రబాబు సభను బహిష్కరించారు
- జగన్ రెడ్డి కుటుంబం గురించి మేం ఏనాడూ మాట్లాడలేదు
- గతంలో చంద్రబాబు సభకు రాలేదంటూ అవాస్తవాలు మాట్లాడుతున్నారు
- మండలిలో వైసీపీ సభ్యుల తీరుపై మంత్రి నారా లోకేష్ ఆగ్రహం

6



## వచ్చే నెల మొదటి వారం నుంచి కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ 7

## ఇబ్బంది పెట్టేలా పోస్టులు పెడితే అరెస్ట్ చేయరా
- నిందితుడి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు వ్యాఖ్యలు 10

చైతన్యరథం

# గ్లోబల్ జాబ్ డెస్టినేషన్‌గా ఏపీ

- యువతకు ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ ప్రథమ లక్ష్యం
- యువతే మనకు ఆస్తి, ఉద్యోగాలు కల్పిస్తే సంపద సృష్టిస్తారు
- తద్వారా ఆదాయం పెరిగి ప్రజలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు
- రాష్ట్రంలో 22 లక్షల ఎంఎస్‌ఎంఈల ఏర్పాటుకు కృషి
- ఇన్నోవేషన్ హాబ్‌ల కోసం రూ.500 కోట్లతో కార్పస్ ఫండ్
- 175 ఇండస్ట్రియల్ పార్కులను ఇన్నోవేషన్ హాబ్‌లతో అనుసంధానం చేస్తాం
- ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు రైతులు ముందుకొస్తే పెద్దఎత్తున ప్రోత్సాహం
- 3 ఏజన్సీ జిల్లాలను ఆర్గానిక్ జోన్స్‌గా ప్రకటిస్తాం
- పారిశ్రామిక పాలసీలపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): గ్లోబల్ జాబ్ డెస్టినేషన్‌గా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టంచేశారు. యువతకు ఉద్యోగకల్పనే ప్రధాన ధ్యేయమని అన్నారు. ఏ పాలసీ తెచ్చినా అది ఉద్యోగాల కోసమే. యువతే మనకు ఆస్తి... వారికి ఉద్యోగాలు కల్పిస్తే సంపద సృష్టిస్తారన్నారు. థింక్ గ్లోబలీ... యాక్ట్ గ్లోబలీ ఆలోచనా విధానంతో ముందుకెళ్లేందుకే నూతన పారిశ్రామిక పాలసీలు తెచ్చామని స్పష్టం చేశారు. శాసనసభలో ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఆరు పారిశ్రామిక పాలసీలపై సభలో గురువారం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ 4.0,ఏపీ ఎంఎస్ఎంఈ అండ్ ఆంత్రపెన్యూర్ డెవలప్మెంట్ పాలసీ 4.0,ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0, ఏపీ ఎలక్ట్రానిక్ పాలసీ 4.0, ఏపీ ప్రైవేట్ పార్క్స్ పాలసీ 4.0, ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ 4.0 పాలసీలు రాబోయే రోజుల్లో చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నాయన్నారు.

### గత ప్రభుత్వ వేధింపులతో పరాయి రాష్ట్రాలకు పరిశ్రమలు

గత ఐదేళ్లు రాష్ట్రానికి పెట్టుబడులు రాలేదు... వచ్చినవి కూడా పాలకుల వేధింపులతో పక్క రాష్ట్రాలకు వెళ్లాయి. సంపద సృష్టించాలంటే పెట్టుబడులు రావాలి. సేవారంగం అభివృద్ధి కావాలి. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు వస్తే రైతులకు మరింత మేలు చేకూరుతుంది. అలాంటప్పుడే సంపద సృష్టితో ఆదాయం పెరుగుతుంది, తద్వారా పేదలకు సంక్షేమ కార్యక్రమాలు మరిన్ని చేపట్టవచ్చు. ప్రస్తుతం తీసుకొచ్చిన పాలసీలన్నీ పారదర్శకంగా అమలుచేస్తాం. 2014-19మధ్య ఫ్రెండ్లీ ఇండస్ట్రీస్ పాలసీ ద్వారా పెట్టుబడులు ఆకర్షించాం. తద్వారానే రాష్ట్రానికి కియా కార్ల పరిశ్రమ వచ్చింది. హీరో మోటార్స్, సమ్‌కార్ప్ ఎనర్జీ, రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్,అమరరాజా లాంటి పరిశ్రమలు వచ్చాయి. కానీ 2019-24మధ్య 5వేల కోట్లకు మించి ఒక్క పెట్టుబడి కూడా రాలేదు. 2014-19 మధ్య 227 ఎంఓయూలు చేశాం.. కొన్ని ఆచరణలోకి రాగా మిగతావి గత ప్రభుత్వం విధానాలతో వెనక్కి వెళ్లాయి. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇన్ ఫ్రా స్ట్రక్చర్ కోసం 15 వేల ఎకరాల భూమిని విద్యుత్, నీళ్లు, మిగతా మౌలిక సదుపాయాలకు కూడా ఇబ్బంది లేకుండా సిద్ధం చేశాం. కానీ వైసీపీ అధికారంలోకి రాగానే రూ.30 ఉన్న నీటి టారిఫ్ రూ.120కి పెంచారు. మాహయాంలో రూ.3,900 కోట్లు పరిశ్రమ దారులకు ప్రోత్సాహకాలుగా అందించాం... గత ప్రభుత్వం రూ.1900 కోట్లు అప్పులు పెట్టిపోయింది. దేశంలో ఆర్థిక సంస్కరణలు రాకముందు పెద్దగా పెట్టుబడులు రాలేదు. ప్రభుత్వం రంగంలో మాత్రమే పెట్టుబడులు ఉండేవి. కానీ 1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణలను అందిపుచ్చుకున్నాం. ఐటీని మన వాళ్లు అందిపుచ్చుకోవడంతో నేడు పారిశ్రామిక వేత్తలుగా రాణిస్తున్నారని సీఎం చంద్రబాబు అన్నారు.

### ఉత్పత్తి వ్యయం తగ్గిస్తాం

ప్రధాని మోదీ వికసిత్ భారత్-2047 రూపకల్పన చేశారు. 2047 నాటికి మన దేశం ప్రపంచంలో నెంబర్-1 లేదా నెంబర్-2 గా ఉంటుంది. ఆ రోజుకు దేశంలో మనరాష్ట్రం నెంబర్-1గా ఉంటుంది. అందుకే సరికొత్తగా ఏ రాష్ట్రంలో లేని విధంగా పాలసీలు రూపొందించాం. ఐదేళ్లలో 20లక్షల మందికి ఉద్యోగాలు కల్పనే లక్ష్యంగా ముందుకెళ్తాం. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ లో మొదటి స్థానంలో వచ్చాం. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానంతో ముందుకెళ్తున్నాం. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాల్సి ఉంది. ప్రొడక్ట్ బ్రాండ్‌ను కూడా పెంచుతాం. ఇంటికో పారిశ్రామిక వేత్త లక్ష్యాన్ని సాధించి తీరతాం. సంకల్పంతో చేస్తే ఏదైనా సాధ్యమే. ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డును మళ్లీ ఏర్పాటుచేస్తున్నాం. రూ.1,000 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడి పెడితే ఒక సీనియర్ అధికారిని ఎస్కార్ట్ అధికారిగా నియమిస్తాం. ఈ అధికారి అనుకున్న సమయానికి ప్రాజెక్టు పూర్తయ్యేలా పర్యవేక్షిస్తారు. సింగిల్ డెస్క్ పోర్టల్ తెస్తున్నాం... అనమతులన్నీ అన్నీ రియల్ టైంలో ఇస్తాం. సెల్ఫ్ సర్టిఫికేట్ సదుపాయం కల్పిస్తాం. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

### ఐదేళ్లలో రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యం

అన్ని రాష్ట్రాల కంటే పెట్టుబడులు పెట్టేవారికి మిన్నగా ప్రోత్సాహకాలు అందించే విధానాన్ని తీసుకొచ్చాం. ఐదేళ్ల పాటు ఈపాలసీలు అమల్లో ఉంటాయి. రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా రూపకల్పన చేశాం. దీని వల్ల 20లక్షల మందికి ఉద్యోగాలు కల్పించే ఆలోచన చేస్తున్నాం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో 10 బిలియన్ అమెరికా డాలర్లు రావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. తయారీ రంగంలో 5లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా పెట్టుకున్నాం. 175నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్క్‌లు ఏర్పాటు చేస్తాం. ఇండస్ట్రియల్ పార్క్ ద్వారా పారిశ్రామిక వేత్త కావాలనే ఆసక్తిని తీసుకొస్తాం. గ్లోబల్ అట్రాక్టివ్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌లు ఏర్పాటు చేస్తాం. ఏరాష్ట్రానికి లేని విధంగా మనకు వెయ్యి కి.మీ సముద్ర తీరం ఉంది. 500ఫ్యార్చూన్ కంపెనీలను ఆకర్షించేలా పాలసీ రూపొందించాం. లాజిస్టిక్, ఇంధన వ్యయం తగ్గిస్తే వ్యాపారాల్లో స్థిరత్వం ఏర్పడుతుంది. 4 ఇన్వెస్టిమెంట్ కేటగిరీలు తీసుకొచ్చాం. సబ్ క్లాస్ అనేది రూ.50కోట్ల నుండి రూ.500 కోట్ల దాకా, లార్జ్ అనేది రూ.501 నుండి రూ.1000 కోట్ల దాకా, మెగా అనేది రూ.1001 నుండి రూ.5000 కోట్ల దాకా,అల్ట్రా మెగా అనేది రూ.5001 కోట్లకు పైబడి ఉంటాయి. ఆయా పరిశ్రమలకు మనం ఇచ్చే పెట్టుబడి సబ్సిడీ 12 నుండి 15శాతం వరకు ఉంటుంది. ఇప్పుడు ఎంప్లాయిమెంట్ సబ్సిడీ కూడా తెచ్చాం. అదనంగా ఉద్యోగాలు కల్పించే వారికి 10 శాతం మేర ప్రోత్సాహకాలు ఎక్కువ ఇస్తాం. గ్రీన్ ఎనర్జీతో వెళ్లేవారికి 6శాతం ప్రోత్సహకాలు అదనంగా ఇస్తాం.ఎంఓయూ కుదుర్చుకున్న వెంటనే పెట్టుబడులు పెట్టేవారికి 30 శాతం పెట్టుబడి సబ్సిడీ ఇచ్చి వాల్యూ అడిషన్ 40 శాతం ఇస్తాం. రూ.250 కోట్లు వరకూ ఎవరైనా పెట్టుబడిపెడితే 12 నుండి 40 శాతం దాకా ప్రోత్సాహకాలు వస్తాయి. 18 నెలల్లోనే పరిశ్రమ కార్యరూపం దాల్చితే 18శాతం అదనంగా ప్రోత్సాహకాలు ఇస్తాం. ప్రత్యేకంగా వాల్యూ యాడెడ్ మ్యానుఫ్యాక్చరింగ్‌కు వస్తే 20శాతం ప్రోత్సాహకాలు అదనంగా ఇస్తాం. దేశంలోనే ఇది బెస్ట్ పాలసీ. ఎంఎస్ఎంఈ, ఆంత్రపెన్యూర్స్ డెవలెప్మెంట్ పాలసీలో భాగంగా పెద్ద ఎత్తున పెట్టుబదలు ఆకర్షిస్తాం. కనీసం రూ.50 వేల కోట్లు తయారీ రంగంలో తేవాలని పని చేస్తున్నాం. కనీసం 22 లక్షల ఎంఎస్ఎంఈలు ఏర్పాటయ్యేలా కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

### ఇండస్ట్రియల్ పార్కులతో ఇన్నోవేషన్ హాబ్‌ల అనుసంధానం

'అమరావతిలో రతన్ టాటా పేరుతో ఇన్నోవేషన్ హబ్ ను ఏర్పాటు చేయబోతున్నాం. లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన రతన్ స్ఫూర్తిగా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తాం. విశాఖ, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతపురంలో ఇన్నోవేషన్ హబ్ లు ఏర్పాటు చేస్తాం. వీటికోసం ఐదేళ్లలో రూ.500 కోట్ల కార్పస్ ఫండ్ కూడా ఏర్పాటు చేస్తాం. 175 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసే ఇండస్ట్రియల్ పార్క్‌లను ఇన్నోవేషన్ హబ్ లకు అనుసందానం చేస్తాం. కొత్త ఆంత్రప్రెన్యూర్స్‌ను ప్రమోట్ చేస్తాం. నాడు ఐటీ రివల్యూషన్ లాగా ఆంత్రప్రెన్యూర్ రెవల్యూషన్ తెస్తాం. కేంద్రం ఇచ్చే పథకాలు ఉపయోగించుకుంటాం. ఫస్ట్ జనరేషన్ ఆంత్రప్రెన్యూర్ ను ప్రమోట్ చేస్తాం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ప్రోత్సాహకాలు అదనంగా 10 శాతం ఇస్తాం. జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళలు రాణించాలి. 500 కోట్ల కార్పస్ ఫండ్ తో క్రెడిట్ యాక్సెస్, టెక్నాలజీ ట్రాన్సర్, స్పెసిఫిక్ ప్రొడక్ట్ ప్రమోషన్ కు ఖర్చు చేస్తాం. ఇటీవలే ప్రధాని దీదీ డ్రోన్ యోజన పాలసీని ప్రకటించారు. ఈ పథకంలో గరిష్టంగా రూ.8 లక్షల వరకూ సబ్సిడీ ఇచ్చి స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తున్నారు. దీదీ డ్రోన్ యోజనలో దాదాపు 20 వేల మంది ఎంఎస్ఎంఈలు పెట్టుకునే అవకాశం వచ్చింది. ముందుకొచ్చే వారిని ప్రోత్సహించి ట్రైనింగ్ ఇస్తాం. ఇప్పటికే ఓర్వకల్లులో 300 ఎకరాలు డ్రోన్ హబ్ కు కేటాయించామని సీఎం చంద్రబాబు వివరించారు.

### ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో 3 లక్షల మందికి ఉపాధి

'ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ విభాగంలో రాష్ట్రంలో మంచి అవకాశాలు ఉన్నాయి. సీమలో హార్టికల్చర్, కోస్తాలో ఆక్వాకల్చర్ ఎక్కువగా ఉంది. అరకు కాఫీకి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చింది. ఏజన్సీలో ఆర్గానిక్ సాగు నడుస్తోంది. ఈ అవకాశాలన్నీ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉపయోగించుకుంటాం. ఐదేళ్లలో రూ.30వేల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టకున్నాం. 3 లక్షల మందికి ఉపాధితో పాటు 15బిలియన్ యూఎస్ డాలర్ల ఎగుమతులను సాధిస్తాం. 3ఏజన్సీ జిల్లాలను ఆర్గానిక్ జోన్స్‌గా ప్రకటిస్తాం. రూ.250 కోట్లు కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి రీసెర్చ్ డెవలప్మెంట్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ, క్వాలిటీ సర్టిఫికేషన్ కోసం ఖర్చు చేస్తాం. ఏ ప్రొడక్ట్ ఎక్కడ తయారైందనేది చరిత్ర చూసుకునేలా గుర్తించే విధానం తీసుకొస్తాం. రూ.100 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడులు పెట్టే వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తాం. టెస్టింగ్ ల్యాబ్స్ పెట్టేవారికి ప్రోత్సాహకాలు అందిస్తాం. ఇప్పటికే నడుస్తున్న యూనిట్స్‌కు టెక్నాలజీ అప్ గ్రేడ్‌కు 20శాతం, మోడరన్ మీట్ ప్రాసెసింగ్ యూనిట్‌కు 35శాతం ప్రోత్సాహకాలు అందిస్తాం. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు 10 శాతం అడిషనల్ కేపిటల్ సబ్సిడీ అందిస్తాం. ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీని ఎంతగా ప్రమోట్ చేస్తే రైతుల్లో అంతగా స్థయిర్యం వస్తుంది. కూరగాయలు, పండ్ల సాగులో ఇప్పుడు నష్టాలు వస్తున్నాయి... దీనికి కారణం వాల్యూ చైన్ లేదు. ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుని ప్రణాళిక ప్రకారం ముందుకెళితే ప్రపంచానికే మన దేశం ఫుడ్ బాస్కెట్‌గా మారే అవకాశం ఉంటుందని సీఎం చంద్రబాబు వివరించారు.

### స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీల నుండి మినహాయింపు

'ప్రైవేట్ ఇండస్ట్రియల్ పాలసీ ద్వారా 10 ఎకరాల వరకూ నానో పాలసీ తెస్తాం. ఎంఎస్ఎంఈ పార్కులు 10 నుండి 100 ఎకరాల వరకు, పెద్ద పార్కులు 100 నుండి 1000 ఎకరాలు, మెగా పార్కులు 1000 ఎకరాల పైన ఏర్పాటుకు కృషి చేస్తాం. ప్రభుత్వ భూముల్లో ప్రైవేట్ వ్యక్తులు పార్కులు ఏర్పాటు చేస్తామంటే భూములు అందిస్తాం.రైతులు ముందుకొచ్చినా పార్కు రూపొందించేందుకు ప్రోత్సాహకాలు ఇచ్చి ప్రచారం చేస్తాం. పెట్టుబడులు, ప్రాజెక్టులు,రోడ్లు, ఇలా అన్నింటి లోనూ రానున్న రోజుల్లో రైతులను భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉంది. సొంత భూమిలో పార్కు ఏర్పాటు చేసుకునే రైతులకు వెంటనే అనుమతితో పాటు ప్రోత్సాహకాలు అందిస్తాం. ఎవరు ఏ మోడల్‌లో వచ్చినా 100శాతం మేర నాలా, సీ.ఎల్.యు ఛార్జెస్, లే అవుట్ అప్రూవల్ ఫీజు, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీల నుండి మినహాయింపునిస్తాం. నానో, ఎంఎస్ఎంఈ పార్కులకు రూ.5లక్షల కేపిటల్ సబ్సిడీ, లార్జ్ అండ్ మెగా పార్కులకు ఎకరాకు రూ.3లక్షల చొప్పున ప్రోత్సాహకాలు ఇస్తాం. మనం తెచ్చిన నూతన పాలసీలు బాగున్నాయని పారిశ్రామిక వేత్తలు కితాబు ఇస్తున్నారు. క్లీన్ ఎనర్జీ పాలసీ గేమ్ ఛేంజర్ అవుతుంది. ఈ రంగంలో రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు, 7.5 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యో గాలు లక్ష్యంగా పెట్టుకున్నాం. సోలార్ ప్రాజెక్టులో 78 గిగా వాట్లు, విండ్‌లో 35 గిగావాట్లు, స్టోరేజ్ ఎనర్జీలో 25 గిగావాట్లు, బ్యాటరీ 25 గిగావాట్లు, గ్రీన్ హైడ్రో జన్ అనుబంధ ఉత్పత్తులు 1.5 గిగా వాట్ల ఉత్పత్తిని సాధిస్తాం. కంప్రెస్డ్ బయోగ్యాస్ 10వేల టన్నుల టీపీడీ, ఈవీ స్టేషన్లు 5 వేలు ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ఉన్నాం. ఎనర్జీ కాస్ట్ తగ్గింపే ధ్యేయంగా పెట్టుకన్నాం... దాని కోసం ప్రోత్సాహకాలు అందిస్తాం. క్వార్ట్జ్‌తో సోలార్ ప్యానెల్ తయారు చేయొచ్చు. ఏపీలో సోలార్ ప్యానెల్ పరిశ్రమ రావాల్సి ఉంది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ యూనిట్లు మన రాష్ట్రానికి వచ్చాయి. ఈ నెల 25న విశాఖలో ప్రధాని మోదీ వచ్చి శంకుస్థాపన చేస్తారు. మూడు ఫేజ్‌ల్లో రూ.84,700 కోట్లు పెట్టుబడులు వస్తాయి. ఏపీజెన్కో ఎన్టీపీసీ కలిసి ఈ పెట్టుబడులు పెడతాయి. గ్రీన్ ఎనర్జీలో 25 వేల ఉద్యోగాలు సాధిస్తాం.

రిలయన్స్ సంస్థ కూడా రూ.65 వేల కోట్ల పెట్టుబడులు పెట్టి మూడేళ్లలో 2.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు ఎంఓయూ కుదుర్చుకుంది. 500 సీబీజీ ప్లాంట్లు పెడతామని రిలయన్స్ సంస్థ పేర్కొంది. ఒక్కో ప్లాంట్ కు రూ.130 కోట్లు ఖర్చు అవుతుంది. దీంతో 25 ఏళ్లలో రాష్ట్రానికి రూ.57,650 కోట్ల ఆదాయం వస్తుంది. ఐదేళ్ల విధ్వంసంతో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయింది. పరిశ్రమలు పెట్టాలనుకునేవారికి కొంత అనుమానం కూడా వచ్చింది...వారికి కూడా భరోసా కల్పించాం. మనం చేసే పబ్లిక్ పాలసీలు రాష్ట్ర భవిష్యత్తును మార్చడానికి ఉపయోగపడతాయని బలంగా నమ్ముతున్నామని సీఎం చంద్రబాబు అన్నారు.

ముప్పైయేళ్ల చంద్రన్న స్మార్ట్ అండ్ హార్డ్‌వర్క్

# అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయానికి పట్టం

సెప్టెంబరు 1, 1995న శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా తొలుత బాధ్యతలు చేపట్టి
సెప్టెంబరు 1, 2024 నాటికి 30వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంలో.. మహోజ్వల విజయాలు కొన్ని.

## విజనరీ లీడర్ మన చంద్రన్న




సామాజిక న్యాయం

# మహిళా సాధికారత

## దేశానికే ఆదర్శంగా డ్వాక్రా వ్యవస్థ

1. మహిళల స్వావలంబనకు, ఉన్నతికి, నాయకత్వ పటిమకు విశేషమైన కృషి
2. రూ.17,292 కోట్ల పొదుపుతో దేశంలోనే మొదటి స్థానం
3. రూ.59,777 కోట్ల బ్యాంకు రుణాలు పొందడంలో దేశంలోనే మొదటి స్థానం
4. 10,99,161 సభ్యులతో మొదటి స్థానంలో ఏపీ డ్వాక్రా వ్యవస్థ

ఈ మహిళా విజయం చంద్రన్న విజన్‌తోనే సాధ్యమైంది





# డిప్యూటీ స్పీకర్‌గా రఘురామ కృష్ణరాజు

## - స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టిన స్పీకర్ అయ్యన్న, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్





అమరావతి (చైతన్యరథం): ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ఈ పదవికి ఒక్క నామినేషనే దాఖలు కావడంతో రఘురామ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు స్పీకర్ తెలిపారు. శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన రఘురామకృష్ణరాజును స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తోడ్కొని వెళ్లి స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టారు. దీంతో ఆయన డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రఘురామను చంద్రబాబు, పవన్, అయ్యన్నపాత్రుడు అభినందించారు. అనంతరం టీడీపీ, జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలు రఘురామకు అభినందనలు తెలిపారు.

రఘురామ 2019 ఎన్నికల్లో నరసాపురం లోక్‌సభ స్థానం నుంచి వైసీపీ తరపున గెలిచారు. తర్వాత కొద్ది రోజుల్లోనే వైసీపీ ప్రభుత్వంపై తిరుగుబాటు జెండా ఎగరేశారు. అప్పటి సీఎం జగన్‌కు సింహస్వప్నంగా తయారయ్యారు.

రచ్చబండ పేరుతో ఎప్పటికప్పుడు.. అధికార పార్టీ నేతల అవినీతి, అక్రమాలను ఎండగట్టారు. దీంతో ఆగ్రహించిన వైసీపీ ప్రభుత్వం ఆయనపై రాజద్రోహం కేసు నమోదు చేసి, కస్టడీలో చిత్రహింసలు పెట్టింది. జగన్ వ్యవహారాలపై మాట్లాడటం మొదలుపెట్టినప్పటి నుంచి ఆయనను వైసీపీ ప్రభుత్వ పెద్దలు రాష్ట్రంలోకి అడుగుపెట్టనీయకుండా వెంటాడారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ.. పోలీసులను ఆయనపైకి ఉసిగొల్పారు. ఆ సమయంలో ఆయన అధిక సమయం ఢిల్లీకే పరిమితమ య్యారు. 2024 ఎన్నికలకు ముందు వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన రఘురామ.. ఉండి నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నిక య్యారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. తనను గతంలో చిత్రహింసలకు గురి చేసిన పోలీసులపై రఘురామకృష్ణరాజు గుంటూరులో ఫిర్యాదు చేశారు. ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి జగన్‌తో పాటు పోలీసు ఉన్నతాధికారులు నిందితులుగా ఉన్నారు. మరోవైపు జగన్ అక్రమాస్తుల కేసుపై విచారణ వేగవంతం చేయాలని, విచారణను తెలంగాణ హైకోర్టు నుంచి వేరే రాష్ట్రానికి మార్చాలని సుప్రీం కోర్టులో రఘురామ న్యాయపోరాటం చేస్తున్నారు.



# రాష్ట్రవ్యాప్తంగా పోసాని, శ్రీరెడ్డిపై ఫిర్యాదుల వెల్లువ

## - కేసులు నమోదు చేస్తున్న పోలీసులు

అమరావతి (చైతన్యరథం): సినీ నటుడు, వైఎస్సార్సీపీ నాయకుడు పోసాని కృష్ణమురళి,సినీనటి శ్రీరెడ్డిపై పలు పోలీసుస్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుపై అసభ్య వ్యాఖ్యలుచేసిన పోసాని కృష్ణమురళిపై పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ టీడీపీ నాయకులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పాలకొండ టీడీపీ నేతలు బోగాది వెంకటరమణ, అనాపు జవరాజు, కూటమి కార్యకర్తలు ఎస్ఐకి ఫిర్యాదు అందజేశారు. టీటీడీ ఛైర్మన్‌ను అభ్యంతకర పదజాలంతో దూషించిన పోసాని కృష్ణమురళిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై కేసు నమోదయింది.

అదేవిధంగా కర్నూలు మూడవ పట్టణ పోలీసు స్టేషన్‌లోనూ పోసాని కృష్ణమురళిపై తెలుగుదేశం పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పోసాని కృష్ణ మురళిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్‌పై అనుచిత వాఖ్యలు చేయడంతో హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని వారు తెలిపారు.

పోసాని కృష్ణమురళిపై శ్రీకాకుళం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు కలమట వెంకటరమణమూర్తి సైతం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సామాజిక మాధ్యమాల్లో టీడీపీ యువనేత నారా లోకేష్, ఇతర నాయకులపై దుర్భాషలాడిన నేపథ్యంలో పోసానిపై పాతపట్నంలో పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుగా మాట్లాడిన వారిపై కేసులు నమోదుచేసి, తగుచర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

### శ్రీరెడ్డిపై కేసు నమోదు

సినీ నటి శ్రీరెడ్డిపై కృష్ణా జిల్లా గుడివాడ పోలీసు స్టేషన్‌లో కేసునమోదైంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, హోం మంత్రి అనితలపై సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర రీతిలో పోస్టులు పెట్టారంటూ మచిలీపట్నం టీడీపీ సోషల్ మీడియా కన్వీనర్ అసిలేటి నిర్మల ఫిర్యాదు చేశారు. నిర్మల ఫిర్యాదు మేరకు శ్రీరెడ్డిపై గుడివాడ పోలీసులు కేసు నమోదు చేశారు.

మరోవైపు శ్రీరెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి అనకాపల్లి పట్టణ పోలీసు స్టేషన్‌లోనూ ఫిర్యాదు చేశారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, అనితలపై ఆమె పోస్టులు జుగుప్సాకరంగా ఉన్నాయని సీఐకి ఫిర్యాదు పత్రం అందజేశారు.

విశాఖ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లోనూ శ్రీరెడ్డి మీద కేసు నమోదైంది. శ్రీరెడ్డిపై విశాఖ దక్షిణ నియోజకవర్గ తెలుగు మహిళలు ఫిర్యాదు చేశారు. సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనితలపై అనుచితంగా వాఖ్యలు చేస్తూ, యూట్యూబ్‌లో వీడియో పోస్ట్ చేసిన శ్రీరెడ్డిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు.

### వైసీపీ పాలనలో ఐఐఐటీ విద్యార్థులకు..

## నాసిరకం ల్యాప్‌టాప్‌లు ఇచ్చారు

- 1520 ల్యాప్ టాప్‌ల్లో సమస్యలు ఉన్నట్లు ఫిర్యాదులు
- దీనిపై 90 రోజుల్లో దర్యాప్తు పూర్తిచేసి దోషులపై చర్యలు
- శాసనమండలిలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): వైసీపీ పాలనలో ఐఐఐటీ విద్యార్థులకు నాసిరకం ల్యాప్ టాప్‌లు పంపిణీ చేశారని, దీనిపై 90 రోజుల్లో దర్యాప్తు పూర్తిచేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఐఐఐటీ విద్యార్థులకు 2023 సంవత్సరంలో నాసిరకం ల్యాప్ టాప్‌లు అందించడంపై మండలిలో ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, దువ్వారపు రామారావు, కంచర్ల శ్రీకాంత్ అడిగిన ప్రశ్నలకు మంత్రి నారా లోకేష్ సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఈ-ప్రొక్యూర్ మెంట్ ద్వారా ఆర్జీయూకేటీ(ఐఐఐటీ)ల్లో చదువుకుంటున్న విద్యార్థులకు అందించేందుకు 2023లో 6,500 ల్యాప్ టాప్‌లు కొనుగోలు చేశారన్నారు ఒక్కో ల్యాప్ టాప్‌కు రూ. 27వేలు వెచ్చించారు. అయితే 1520 ల్యాప్ టాప్‌ల్లో సమస్యలు ఉన్నట్లు ఫిర్యాదులు వచ్చాయి.

ల్యాప్ టాప్‌ల్లో కనీసం ఒరిజినల్ ఆపరేటింగ్ సిస్టమ్ సాఫ్ట్ వేర్ కూడా ఇన్‌స్టాల్ చేయలేదు. బేసిక్ అడాప్టర్‌లు కూడా పనిచేయని పరిస్థితి. కొన్ని ల్యాప్ టాప్‌ల్లో ఆడియో క్వాలిటీల్లో ఇబ్బందులు ఉన్నాయి. బ్యాటరీలు కూడా నాసిరకంగా ఉన్నాయి. విచిత్రమేమిటంటే అసలు కొన్ని ల్యాప్ టాప్‌లు ఆన్ కూడా కాలేదని విద్యార్థులు ఫిర్యాదు చేశారు. నాసిరకం ల్యాప్ టాప్‌ల పంపిణీపై సమగ్ర దర్యాప్తు చేపడతాం. తప్పనిసరిగా 90 రోజుల్లో దర్యాప్తు పూర్తిచేసి సభ ముందు పెడతామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## బాలల బంగారు భవిష్యత్‌కు బాటలు

**- మంత్రి నారా లోకేష్ బాలల దినోత్సవ శుభాకాంక్షలు**

అమరావతి (చైతన్యరథం): బాలల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. చిరునవ్వుల చిన్నారులు..భావిభారత చిరుదివ్వెలు.. బాలబాలికల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే విద్యాశాఖ మంత్రిగా బాధ్యత దక్కడం నా అదృష్టం. పిల్లల శారీరక, మానసిక వికాసానికి దోహదపడుతూ, వారి హక్కులు కాపాడటానికి శక్తి వంచన లేకుండా పనిచేయడమే బాలబాలికలకు తాను ఇస్తున్న చిల్డ్రన్స్ డే కానుకగా మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## శాసనసభ సాక్షిగా

# నా తల్లిని అవమానించారు

- ఆ తరువాతే చంద్రబాబు సభను బహిష్కరించారు
- జగన్ రెడ్డి కుటుంబం గురించి మేం ఏనాడూ మాట్లాడలేదు
- గతంలో చంద్రబాబు సభకు రాలేదంటూ అవాస్తవాలు మాట్లాడుతున్నారు
- మండలిలో వైసీపీ సభ్యుల తీరుపై మంత్రి నారా లోకేష్ ఆగ్రహం



అమరావతి (చైతన్యరథం): గత వైసీపీ పాలనలో ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ప్రతిరోజూ అసెంబ్లీకి వచ్చారని, నా తల్లిని అవమానించిన తర్వాతే సభను బహిష్కరించారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శాసనమండలిలో వైసీపీ సభ్యుల దుష్ప్రచారంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలిలో గురువారం మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబునాయుడు పారిపోయారని వైసీపీ సభ్యులు అవాస్తవాలు మాట్లాడుతున్నారన్నారు. చంద్రబాబు సభకు వచ్చారు. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు. దీంతో కౌరవ సభ.. గౌరవ సభగా మారిన తర్వాతే వస్తా అని చంద్రబాబు శపథం చేసి సభను బహిష్కరించారు. ఆ రోజు నిండు సభలో నా తల్లిని అవమానించారు. ఈ రోజు కావాలనే సోషల్ మీడియాలో కూడా అదే విధంగా పోస్టులు పెడుతున్నారు. వైసీపీ సభ్యులకు ఇవన్నీ గుర్తులేవా. అవమానించలేదని మీరు ఏ విధంగా చెబుతారు. అప్పుడు సభలో మీరున్నారా? జగన్ తల్లి విజయలక్ష్మిని, చెల్లెలు షర్మిలని అవమానిస్తారు. నా తల్లిని అవమానిస్తారు. నేను కూడా మాట్లాడవచ్చు. కానీ మేం ఏనాడూ ఆ విధంగా మాట్లాడలేదు. జగన్ రెడ్డి కుటుంబం గురించి మేం ఏనాడూ మాట్లాడలేదు. మా సభ్యులు కూడా మాట్లాడలేదు. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించినా సభలో కూర్చోమంటారా? మేము మాట్లాడవద్దా. మేం మనుషులం కాదా? తెలుసుకోకుండా ఏది పడితే అది మాట్లాడుతున్నారు. 2022 వరకు చంద్రబాబునాయుడు ప్రతి రోజూ సభకు వచ్చారు. ప్రతి రోజూ సభలో నిలబడ్డారు. సింహంలా సింగిల్‌గా నిలబడి పోరాడారు. నా తల్లిని అవమానించారు గనుకనే బాధ తట్టుకోలేక సభను బహిష్కరించి బయటకు వెళ్లారు. మా ఎమ్మెల్యేలు సభలోనే ఉన్నారు. అదీ మా చిత్తశుద్ధి. వైసీపీ ఎమ్మెల్యేలు సభకు ఎందుకు రావడం లేదు. జగన్ రెడ్డి కాకుండా 10 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వారు కూడా రావటం లేదు. అయితే ఎవరిని అవమానించినా ఎట్టి పరిస్థితుల్లోనూ తాము సమర్థించడం లేదని వైసీపీ ఎమ్మెల్సీ బొత్స చేసిన వ్యాఖ్యలపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. సమర్థించడం లేదని బొత్స మాట్లాడుతున్నారు. అయితే ఎవరైతే ఆ రోజు అవమానించారో వారికి మళ్లీ అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు ఇచ్చారు కదా. అది సమర్థించడం కాదా? మండలిలో వైసీపీ పక్ష నేత బొత్స ఆలోచించాలి. రాష్ట్ర ప్రజలు ఆనాడు చూశారు. అన్నీ రికార్డెడ్‌గానే ఉన్నాయి. బొత్స ఎందుకు సమర్థిస్తున్నారో తనకు అర్థం కావడం లేదని మంత్రి లోకేష్ తిప్పికొట్టారు.

# భయం అనేది ఆర్ఆర్ఆర్ బయోడేటాలో లేదు

- యువ శాసనసభ్యులకు రఘురామకృష్ణరాజు ఆదర్శం
- సభలో మంచి చర్చ జరిగేందుకు సహకరించాలి
- డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన రఘురామకు మంత్రి లోకేష్ అభినందనలు



అమరావతి (చైతన్యరథం): డిప్యూటీ స్పీకర్‌గా ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు (ఆర్ఆర్ఆర్) ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. డిప్యూటీ స్పీకర్‌గా గురువారం బాధ్యతలు చేపట్టిన ఆర్ఆర్ఆర్‌కు మంత్రి లోకేష్ అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు ట్రిపుల్ ఆర్ సినిమా గురించి, మీ గురించి చెప్పారు. నా వరకు ఆర్ఆర్ఆర్ అంటే రియల్, రెస్పాన్సిబుల్, రెబలియస్.

రియల్ అని ఎందుకు అన్నానంటే మీ మనసులో ఏముంటే అది చెబుతారు. భోళా శంకరుడు. తప్పుని తప్పని చెబుతారు. కరెక్ట్ అయితే కరెక్ట్ అని చెబుతారు.గత ప్రభుత్వం చేసే తప్పుల్ని ముందే గ్రహించారు. ఏపీ ఇప్పటికే అప్పుల్లో కూరుకుపోయిందని, ఇక అప్పులు ఇస్తే రాష్ట్రం ఇబ్బందులు పడుతుందని ఆనాడు కేంద్రం లో గత ప్రభుత్వంపై పోరాడిన వ్యక్తి మీరు. రెస్పాన్సి బుల్ విషయం చూస్తే.. ఉండి ఎమ్మెల్యే అయిన ప్పటి నుంచి నేను చూస్తున్నా. సొంత నిధులు, సీఎస్ఆర్ నిధులు తీసుకువచ్చి పార్క్‌లు అభివృద్ధి చేయడం, ప్రభుత్వ పాఠశాలలకు మరమ్మతులు చేయడం గర్వ కారణం. యువ శాసన సభ్యులకు ఆదర్శంగా ఉన్నారు. ఇక రెబలియస్‌కు వస్తే ఎంత చెప్పినా తక్కువే. రచ్చబండ దగ్గర నుంచి మొదలైంది.. మీ రెబలియస్ నేచర్. నిర్మొహమాటం గా గత ప్రభుత్వం చేసిన తప్పులు గురించి ఆనాడు చెప్పారు. అది పట్టుకుని మీపై కేసు బనాయించి, అర్ధరాత్రి అమరావతి తీసుకువచ్చి, ఆ రోజు ఏకంగా మీపై కస్టోడియల్ టార్చర్‌కు పాల్పడ్డారు. ఏపీ ప్రజలతో పాటు ప్రతి భారతీయుడు దీనిని చూశారు. టీవీలో స్క్రోలింగ్ వస్తే నేనైతే నమ్మలేదు. ఒక ఎంపీని కస్టోడియల్ టార్చర్ చేస్తారా, చరిత్రలో ఎప్పుడూ ఇది జరగదు, తొందరపడి స్క్రోలింగ్ వచ్చిందేమో అనుకున్నా. ఆనాడు మీ ఫోటోలు వాట్సాప్‌లో వచ్చాయి. దెబ్బతిన్న మీ కాళ్లను చూశాం. చాలా బాధేసింది. సొంత పార్టీ ఎంపీని ఈ విధంగా టార్చర్ చేస్తారా అని ఆశ్చర్యపోయా. కానీ ఆ రోజు నుంచి కలిసికట్టుగా పోరాడాలని, గత ప్రభుత్వాన్ని వదిలి పెట్టకూడదని యుద్ధం ప్రారంభించాం. చంద్రబాబుని అరెస్ట్ చేసినప్పుడు నాకు అండగా నిలబడ్డారు. ఢిల్లీలో న్యాయపోరాటం చేస్తుంటే మీరు, గల్లా జయదేవ్, కనకమేడల రవీంద్ర అందరం కూర్చొని చర్చించే వాళ్లం.మీకున్న అనుభవాలను పంచుకున్నాం. భయం అనేది ఆర్ఆర్ఆర్ బయోడేటాలో లేదు. కస్టోడియల్ టార్చర్ అనుభవించిన వారు ఇక్కడ మీరు తప్ప ఎవరూలేరు. కేసులు పెట్టారు,నాపై రాళ్లదాడి చేశారు, సోడా బాటిల్స్ విసిరారు, నాపైనా ఎస్సీ, ఎస్టీ కేసు, హత్యాయత్నం కేసు పెట్టారు. అయితే ఏనాడూ కస్టోడియల్ టార్చర్ గురించి ఆలోచించలేదు. అలాంటిది మీరు ఆనాడు ఇబ్బందిపడ్డారు. మీరు ఎప్పుడూ భయపడలేదు. ఇది యువ ఎమ్మెల్యేలకు ఒక ఆదర్శం.నేను పుట్టేనాటికే ఎన్టీఆర్ ముఖ్యమంత్రి. నేను శాసనసభను చూస్తూ పెరిగా. చాలా మంది సీనియర్లు మాట్లాడే విధానం చూశాం. రాత్రి 2,3 గంటల వరకు చర్చలు జరిగేవి. ఒక స్పిరిట్ ఉండేది. ఎవరూ వ్యక్తిగత దూషణలకు పాల్పడేవారు కాదు. సబ్జెక్ట్ పైన మాట్లాడేవారు.అయిపోయిన తర్వాత ఇరు పక్షాలు కలిసి టీ తాగేవారు. మళ్లీ ఇష్యూ గురించి బయట కూడా చర్చించేవారు. గతంలో మనం చేసిన చట్టాలు ఈ రోజు తెలంగాణకు ఉపయోగపడుతున్నాయి. ఆ స్పిరిట్ ఉండేది. అది చాలా అవసరం. ఈ రోజు ప్రతిపక్షం ఇక్కడ లేదు. ఎందుకు రావడం లేదో వారికే వదిలేద్దాం. సభలో మంచి డిబేట్ జరగాలి, దానికి మీ సహకారం ఉండాలని కోరుకుంటున్నా. ఐటీ శాఖ మంత్రిగా పక్క రాష్ట్రాల్లో శాసనసభలను చూశా. అక్కడ పెద్దఎత్తున డిజిటైజేషన్ చేశారు. మన సభలో ఇంకా కాగితాలు కనిపిస్తున్నాయి. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మీ ఆధ్వర్యంలో మొత్తం డిజిటైజేషన్ చేయాలని కోరుతున్నా. మీరు పార్లమెంట్ సభ్యుడిగా కూడా చేశారు. పార్లమెంట్ ప్రాక్టీసెస్ నుంచి నేర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. ట్రైనింగ్ క్లాస్‌లు ఏర్పాటు చేయాలి. డిబేట్, బిల్లు ప్రవేశపెడితే చర్చ, సవరణలు, ఓటింగ్ జరగాలని బలంగా నమ్మే వ్యక్తిని. దానికి మీ డైరెక్షన్ ఉంటుందని కోరుకుంటున్నాను. మిమ్మల్ని అక్కడ కూర్చోబెట్టారు అంటే మీ నోరు కట్టేశారనే బాధ ఉంది. అధ్యక్షా.. అని మిమ్మలి పిలిచే అవకాశం ఇచ్చిన చంద్రబాబునాయుడుకి, పవనన్నకి, బీజేపీ నేతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

చైతన్యరథం



## తూర్పు గోదావరి జిల్లాలో

# వైసీపీకి భారీ షాక్

- టీడీపీలో చేరిన ప్రముఖ పారిశ్రామికవేత్త, ప్రభుత్వ మాజీ సలహాదారు ఎస్.రాజీవ్ కృష్ణ
- పలువురు జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు కూడా
- పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్




అమరావతి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వ సమర్థ పాలనలో భాగస్వామ్యమయ్యేందుకు పలువురు వైసీపీ నేతలు టీడీపీలో చేరుతున్నారు. ఈ క్రమంలో తూర్పుగోదావరి జిల్లాలో వైసీపీకి బిగ్ షాక్ తలిగింది. ప్రముఖ పారిశ్రామికవేత్త, వైసీపీ ప్రభుత్వంలో సలహాదారుగా పనిచేసిన ఎస్.రాజీవ్ కృష్ణ గురువారం రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. రెండు రోజుల క్రితం ఆయన వైసీపీకి రాజీనామా చేశారు. 2014 ఎన్నికల్లో నిడదవోలు నియోజకవర్గం నుంచి వైసీపీ తరపున పోటీ చేశారు. రాజీవ్ కృష్ణతో పాటు చాగల్లు జెడ్పీటీసీ విజయదుర్గా శ్రీనివాస్, నిడదవోలు జెడ్పీటీసీ కొయ్యా సూర్యారావు, కొవ్వూరు జెడ్పీటీసీ బొంత వెంకటలక్ష్మి, ధర్మవరం ఎంపీటీసీ జొన్నకూటి కోమలి, తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, తాళ్లపూడి సర్పంచ్ నక్కా చిట్టిబాబు, దొమ్మేరు సొసైటీ మాజీ అధ్యక్షులు గారపాటి వెంకటకృష్ణ, ధర్మవరం సొసైటీ మాజీ అధ్యక్షుడు ముళ్లపూడి కాశీ విశ్వనాథ్, దాపర్తి శివప్రసాద్, మర్ని తారక రాము, వల్లూరి సత్యవరప్రసాద్, నీలం వీరభద్రరావు, ఉప్పులూరి రాజేంద్ర కుమార్, ఇమ్మని వీరశంకరం, బండి అశోక్, నల్లా రామ కిషోర్, పామెర్ల నగేష్ కుమార్, నామా సురేంద్ర, వేణు కుమార్ దొప్పలపూడి, ఎన్. దిలీప్ కుమార్, బొల్లిన సతీష్, గారపాటి అభిరామ్, 50 మంది వరకు వైసీపీ నేతలు టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో వీరందరికీ పసుపు కండువాలు కప్పి మంత్రి నారా లోకేష్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. బూతులకు, అసభ్యకర పోస్టులకు వైసీపీ ఒక మోడల్ అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలతో ఆ పార్టీ 11 స్థానాలకు పడిపోయింది. భాష ప్రధానం. ప్రజలు మనపై పవిత్ర బాధ్యత పెట్టారు. అసెంబ్లీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు లేకపోయినా ప్రజాసమస్యల పరిష్కారమే ఏకైక అజెండాగా పనిచేస్తున్నాం. నేనే రాజు, నేనే మంత్రి అనుకోకూడదు. టీడీపీ క్రమశిక్షణ గల పార్టీ. నేతలు స్థానికంగా అందరినీ సమన్వయం చేసుకుని పనిచేయాలి. అందరం కలిసికట్టుగా రాష్ట్రాభివృద్ధికి కృషిచేద్దాం. రాజీవ్ కృష్ణ భవిష్యత్ నేను చూసుకుంటా. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి సముచిత గౌరవం కల్పిస్తామన్నారు. ప్రజల మెప్పు పొందేలా పనిచేయాలని హితవు పలికారు.

రాజీవ్ కృష్ణ మాట్లాడుతూ.. అందరినీ సమన్వయం చేసుకుంటూ పనిచేస్తాం.. పార్టీకి ఆస్తిగా మారతాం.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ ప్రజలకు అన్ని విధాల అండగా నిలుస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, పశ్చిమగోదావరి జెడ్పీ మాజీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, కొత్తపల్లి లాల్, అల్లూరి విక్రమాదిత్య, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల మొదటి వారం నుంచి

# కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో అర్హులైన లబ్ధిదారులు డిసెంబర్ మొదటి వారం నుంచి కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని, అర్హులైన వ్యక్తులు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గురువారం సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, వైద్య ఆరోగ్యశాఖ, ఏపీ ఆన్‌లైన్, గ్రామ, వార్డు సచివాలయాల శాఖ అధికారులతో మంత్రి శ్రీనివాస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పెన్షన్ దారులు పెన్షన్ పంపిణీ సమయంలో గ్రామంలో ఒకటి, రెండు నెలలు లేకపోయినా మూడో నెలలో పెన్షన్ మొత్తాన్ని కలిపి ఇవ్వాలన్నారు. వరుసగా మూడు నెలల పాటు గ్రామంలో అందుబాటు లేకపోతే వారిని శాశ్వత వలసదారులుగా గుర్తించి పెన్షన్ తాత్కాలికంగా ఆపేస్తారన్నారు. తర్వాత కాలంలో వారు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే వారికి తిరిగి పెన్షన్ పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అనారోగ్య కారణాలతో పూర్తిగా మంచానికి లేదా వీల్ చైర్‌కు పరిమితమైన వారు పొందే పెన్షన్‌లు, వికలాంగుల పెన్షన్లలో అనేకమంది అనర్హులు ఉన్నారన్న ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో వాటన్నిటిని పునఃసమీక్షించి, సంబంధిత శాఖ అధికారులతో విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఈ సమావేశంలో గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, సెర్ప్ సీఈవో వీరపాండ్యన్, వైద్య ఆరోగ్యశాఖ, గ్రామ,వార్డు సచివాలయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బాలలకు మంచి భవిష్యత్ అందిద్దాం

**- బాలల దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు**

అమరావతి(చైతన్యరథం): బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుభాకాంక్షలు తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు.అలాంటివారి హక్కులను కాపాడటం, బాధ్యతగల పౌరులుగా వారిని తీర్చిదిద్దడం మన బాధ్యత. బాలల్ని సక్రమ మార్గంలో నడిచేలాచేస్తే దేశంకూడా అదేబాటలో పయనిస్తుందనడంలో సందేహం లేదు. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి రోజున ఘనంగా బాలల దినోత్సవం జరుపుకుంటూ..అయనకు నివాళులు అర్పిస్తూ.. బాలల హక్కులను కాపాడేందుకు సంకల్పం చేద్దాం. సామాజిక, ఆర్థిక బలహీనతలు బాలల దరికి చేరకుండా వారికి మంచి భవిష్యత్‌ను అందిద్దామని సీఎం చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

## విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ

# ఉపఎన్నిక నోటిఫికేషన్ రద్దు

అమరావతి(చైతన్యరథం): విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కోసం జారీచేసిన నోటిఫికేషన్ ను కేంద్ర ఎన్నికల సంఘం రద్దు చేసింది. ఈ విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు నోటిఫికేషన్ రద్దు చేస్తూ ఈసీ గురువారం ఉత్తర్వులు జారీ జేసింది. విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్న ఇందుకూరి రఘురాజుపై మండలి ఛైర్మన్ అనర్హత వేటు వేయటంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు ఈసీ నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే మండలి ఛైర్మన్ నిర్ణయంపై రఘురాజు హైకోర్టులో సవాలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు మండలి ఛైర్మన్ నిర్ణయాన్ని తప్పు పట్టింది.రఘురాజుపై అనర్హతవేటు చెల్లదని చెబుతూ తీర్పు ఇచ్చింది. అనర్హత వేటు నిర్ణయాన్ని రద్దు చేస్తూ ఆయన ఎమ్మెల్సీగా కొనసాగొచ్చని హైకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు మేరకు విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నిక నోటిఫికేషన్ రద్దుచేస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 28న జరగాల్సిన ఉపఎన్నిక ప్రక్రియను రద్దు చేస్తున్నట్లు ఈసీ ప్రకటించింది.

చైతన్యరథం

# టీడీపీ కార్యకర్తనని తప్పుడు కేసులు

- అప్పటి మంత్రి ఉషశ్రీ చరణ్ పెట్టించిన కేసులు కొట్టేయాలి
- గత ప్రభుత్వం తమకు అన్యాయం చేసిందంటూ కంప్యూటర్ టీచర్ల ఆవేదన
- భూ కబ్జాలపై పలువురు బాధితుల ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన కేంద్ర మాజీమంత్రి పనబాక, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన





అమరావతి (చైతన్యరథం): టీడీపీ తరపున వివిధ పదవులు నిర్వహించి పార్టీలో చురుగ్గా పనిచేస్తున్న తనపై కక్షగట్టి.. గత 40 ఏళ్లలో ఒక్క కేసు కూడా లేకపోయినా..గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి మంత్రి ఉషశ్రీ చరణ్ ఏకంగా 8 కేసులు పెట్టించారని టీడీపీ నేతల వద్ద అనంతపురం జిల్లా కళ్యాణదుర్గానికి చెందిన ఆర్‌జీ శివశంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె పెట్టించిన తప్పుడు కేసులను కొట్టేయాలని నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి ఇద్దారు.

మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి, టీటీడీ బోర్డు మెంబర్ పనబాక లక్ష్మీ, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజులు అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశారు.

తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం పురుషోత్తపల్లికి చెందిన జగతి వైద్యనందం విజ్ఞప్తి చేస్తూ.. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని మున్సిపల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్ టీచర్స్‌గా పనిచేస్తున్న 283 మందిని గత ప్రభుత్వం అన్యాయంగా తొలగించిందని ఫిర్యాదు చేశారు. 2019 నుండి అధికారుల చుట్టూ తిరిగినా తమను పట్టించుకోలేదని. తమను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకుని న్యాయం చేయాలని వేడుకున్నారు.

పల్నాడు జిల్లా అమరావతికి చెందిన బందారు సూర్యదేవి నేతలకు విజ్ఞప్తి చేస్తూ.. తాము స్థలాన్ని కొనుగోలు చేసి రేకుల షెడ్ వేసి ఆ ఇంటిని అద్దెకు ఇస్తే.. అద్దెకు తీసుకున్న షేక్ మస్తాన్ ఇంటిని కబ్జా చేసే కుట్రలో భాగంగా దొంగ ఇంటిపన్నులు పుట్టించారని, విషయం తెలుసుకుని వెళ్లి అడిగితే దౌర్జన్యం చేస్తున్నారని, దయచేసి తగిన చర్యలు తీసుకుని తమ ఇంటి నుండి వారిని ఖాళీ చేయించాలని వేడుకున్నారు.

అనంతపురం జిల్లా బెలగుప్ప మండలం యలగలవంక గ్రామానికి చెందిన వన్నూరు స్వామి విజ్ఞప్తి చేస్తూ.. తన తండ్రికి ప్రభుత్వం పొలం ఇచ్చి, పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా జారీ చేస్తే, ఆ భూమిని కొంత మంది భూస్వాములు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని, భూ కబ్జాదారులనుండి తన భూమిని విడిపించి తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

గుంటూరు జిల్లా తెనాలి పట్టణానికి మంచాల మెర్సీ వినోదిని విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త మంచాల శివయ్య టీడీపీ నాయకుడిగా ఉంటూ అనారోగ్యంతో అకాల మరణం చెందాడని, కుటుంబం అప్పులతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని, తన కుటుంబాన్ని ఆదుకోవాలని నేతలకు అర్జీ ఇచ్చి వేడుకున్నారు.

ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలంలోని మల్లికార్జునగూడెం చెంచులు పలువురు విజ్ఞప్తి చేస్తూ.. తమ గూడెంలో కనీస మౌలిక సదుపాయాలు లేవని, తమ గూడెంకు రహదారి ఏర్పాటు చేయటంతోపాటు, గూడెంలో సీసీరోడ్లు వేయాలని, గూడెంకు వచ్చే దారిలో ఉన్న వాగుపై బ్రిడ్జి నిర్మించాలని నేతలను కోరారు.

వివిధ సమస్యలతోపాటు పలువురు కొత్త పింఛన్లు, రేషన్ కార్డుల కోసం అర్జీలు ఇవ్వగా..ఉద్యోగాలు కల్పించాలని పలువురు నిరుద్యోగులు అభ్యర్థించారు. అర్జీలు స్వీకరించిన నేతలు న్యాయం జరిగేలా చూస్తామంటూ వారికి హామీ ఇచ్చారు.

# అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర బడ్జెట్

- రాష్ట్రాన్ని పెట్టుబడుల గమ్యస్థానంగా మారుస్తున్న కూటమి ప్రభుత్వం
- సోషల్ మీడియా సైకోలను కఠినంగా అణిచేయాలి
- నామినేటెడ్ పోస్టుల్లో బడుగువర్గాలకు పెద్దపీట
- మీడియాతో కేంద్ర మాజీమంత్రి పనబాక, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన





అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాల అభ్యున్నతికి బాటలు వేసేలా ఉందని కేంద్ర మాజీమంత్రి, టీటీడీ బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి కొనియాడారు. కూటమి ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలతో రాష్ట్రాన్ని పెట్టుబడుల గమ్యస్థానంగా మారుస్తోందని ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో పనబాక లక్ష్మి, మంతెన రామరాజు గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

### బడ్జెట్‌లో అన్ని రంగాలకూ ప్రాధాన్యత: పనబాక

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్వర్యంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జనరంజకమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని పనబాకలక్ష్మి అన్నారు. దాదాపుగా రూ.2.9లక్షల కోట్లతో ఈనెల 11న ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వ మొదటి బడ్జెట్ ప్రజలందరి మన్ననలు పొందుతోందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో అన్నివర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా బడ్జెట్ రూపొందిచారు.వ్యవసాయ, పారిశ్రామిక, విద్య, గ్రామీణాభివృద్ధి, జలవనరులు, సంక్షేమ, ఏ రంగాన్నీ విస్మరించకుండా నిధులు కేటాయించారు.గత వైసీపీ ప్రభుత్వం వ్యవసాయం అనే మాటనే మర్చిపోయి రైతులను కష్టాల్లోకి నెట్టేసింది. కూటమి ప్రభుత్వం..అన్నదాతలకు,వ్యవసాయ రంగానికి మేలు చేసేందుకు దాదాపుగా రూ.43వేల కోట్లకు పైగా బడ్జెట్‌లో కేటాయింపులు చేసింది. అంతేకాక 50శాతం సబ్సిడీతో యంత్రాలు కొనుగోలు చేసే వీలు కల్పించింది. గత వైసీపీ ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కేటాయించిన వేల కోట్ల రూపాయలను దారి మళ్లించింది. కాని కూటమి ప్రభుత్వం బీసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు, మైనార్టీల సంక్షేమానికి వేర్వేరుగా నిధులు కేటాయించింది. ఎస్సీ సంక్షేమానికి రూ.18 వేల కోట్లు పైగా, ఎస్టీలకు రూ.7వేల కోట్లకు పైగా, బీసీ సంక్షేమానికి రూ.39వేల కోట్లకు పైగా, మహిళా సంక్షేమానికి రూ.4285కోట్లకు పైగా, మైనార్టీ సంక్షేమానికి రూ.4376 కోట్లు... ఇలా ప్రతివర్గాన్ని దృష్టిలో పెట్టుకుని నిధులు కేటాయించింది. వైసీపీ ప్రభుత్వంలో ఇరిగేషన్‌కు సంబంధించి అనేక పథకాలను మూలనపడేసింది. కూటమి ప్రభుత్వం దాదాపు రూ.16,705 కోట్లు కేవలం సాగునీటి ప్రాజెక్టుల కోసం కేటాయించింది. అలాగే యువ నాయకుడు నారా లోకేష్ విద్య, ఐటీ శాఖల మంత్రిగా.. అనేక ఐటీ పరిశ్రమలను తీసుకువస్తున్నారు. అంతేకాక గత వైసీపీ ప్రభుత్వం రూ.3500 కోట్ల మేర ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి ఎంతోమంది విద్యార్థులను రోడ్డున పడేసింది. ఆ బకాయిలు కూడా నేడు కూటమి ప్రభుత్వం తీరుస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి ఐదు సంతకాలు చేశారు. మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, పింఛను రూ.4 వేలకు పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, స్కిల్ సెన్సస్ ఫైళ్లపై సీఎం చంద్రబాబు తొలిగా సంతకాలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం పేదల పొట్టగొడితే, కూటమి ప్రభుత్వం వచ్చాక అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించి పేదవాడి ఆకలి తీరుస్తోంది. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తోంది. జీవో -117 ను రద్దు చేసింది. కష్టపడిన నేతలకు గుర్తింపు ఇస్తూ నామినేటెడ్ పోస్టులను భర్తీచేస్తోంది. ఇందులో బడుగు, బలహీన వర్గాల వారికి.. అన్ని కులాల వారికి సమ ప్రాధాన్యం ఇస్తోంది. ఈ మధ్య సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టుల పెట్టి మహిళలను అవమానపరుస్తున్న అల్లరి మూకకు బుద్ధి చెప్పాలి. సోషల్ మీడియాలో ఆడవారిని ఘోరంగా అవమానిస్తు న్నారు. అలాంటి సైకోలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి. వారిపై ఉక్కుపాదం మోపి వారిని అణిచి వేయాలని పనబాక లక్ష్మి డిమాండ్ చేశారు.

### భారీ పెట్టుబడులతో వస్తున్న దిగ్గజ కంపెనీలు: మంతెన

కూటమి ప్రభుత్వం అనేక పరిశ్రమలను రప్పిస్తూ రాష్ట్రాన్ని పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుస్తోందని ఏపీ ఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు అన్నారు. వైసీపీ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది. ఉమ్మడి ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతోంది. లక్షలాది కోట్ల రూపాయల పెట్టుబడితో రాష్ట్రానికి రిలయన్స్, గాద్రెజ్, పీపీసీఎల్, టీసీఎస్, తదితర సంస్థలు రానున్నాయి. తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలో 2వేల కోట్ల రూపాయలతో పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నారు. 2014-19లో టీడీపీ ప్రభుత్వం అనేక విదేశీ కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచ్చింది. దేశంలో ఎక్కడా లేని విధంగా వైజాగ్‌లో అనేక విదేశీ కంపెనీలతో సమ్మిట్ నిర్వహించి అనేక కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకుంది. రాష్ట్రంలో వరుసగా పది సంవత్సరాలపాటు టీడీపీ ప్రభుత్వం ఉండిఉంటే పరిశ్రమలు పెద్దస్థాయిలో వచ్చి రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందేది. అయితే మధ్యలో వైసీపీ వచ్చి అంతా చెడగొట్టింది. 2014-19లో కియా మోటార్సు తెచ్చాం. అలాగే సెల్‌కాన్ సహా పలు ఎలక్ట్రానిక్ కంపెనీలు వచ్చాయి. హీరో కంపెనీ ప్లాంటు ఏర్పాటు చేసింది. 2019-24లో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క కంపెనీ కూడా రాలేదు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ విధ్వంసకర విధానాలతో పారిశ్రామికవేత్తల్లో రాష్ట్రంపై నమ్మకం సన్నగిల్లింది. తిరిగి చంద్రాబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక వంద రోజుల్లోనే అనేక కంపెనీలు తెచ్చారు. కూటమి ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా ముందుకు వెళుతుండటంతో సత్ఫలితాలు వస్తున్నాయి. ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ ముంబయి వెళ్లి రిలయన్స్ సంస్థతో మాట్లాడడంవల్ల నేడు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది. ఈ సంస్థ రాబోయే రోజుల్లో ఏర్పాటు చేయబోయే బయోగ్యాస్ ప్లాంట్ల ద్వారా సుమారుగా 2లక్షల 50 వేల ఉద్యోగాలొచ్చే అవకాశాలున్నాయి. రూ.85 వేల కోట్ల పెట్టుబడులతో పీపీసీఎల్ కంపెనీ రాష్ట్రానికి రానుంది. ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు సీఎం చంద్రబాబు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. యూట్యూబ్, గూగుల్ సంస్థలు కూడా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చాయి. మిట్టల్ స్టీల్ సంస్థ రూ. 1.4 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చింది. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతోనే పెద్దసంఖ్యలో కంపెనీలు, భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాల కల్పనకు పెద్ద పెద్ద దిగ్గజ కంపెనీలన్నింటినీ రాష్ట్రానికి తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంతెన రామరాజు వివరించారు.

సోషల్ మీడియాలో మహిళలపై అసభ్య పోస్టులు పెట్టినవారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి. మహిళలపై అసభ్యకరంగా మాట్లాడుతున్నవారిని కూటమి ప్రభుత్వం క్షమించబోదని మంతెన స్పష్టం చేశారు.



## డిప్యూటీ స్పీకర్‌గా రఘురామ ఎన్నిక సంతోషకరం

**- ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

అమరావతి (చైతన్యరథం): క్రిమినల్ మెంటాలిటీ ఉన్న వ్యక్తి అధికారంలోకి వస్తే ఎవరినైనా బలి చేస్తారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. రఘురామను స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టిన అనంతరం ఏపీ పవన్ కల్యాణ్ అసెంబ్లీలో మాట్లాడుతూ కర్మ ఎంత బలంగా ఉంటుందో చెప్పడానికి రఘురామ ఉదంతమే నిదర్శనం అన్నారు. నరసాపురం లోక్‌సభ నియోజకవర్గంలో మిమ్మల్ని అడుగుపెట్టనివ్వబోమని సవాల్ చేసిన వారు ఇవాళ మీ ముందు అసెంబ్లీలో అడుగుపెట్టలేకపోయారు. కర్మ అంటే ఇదే. రఘురామ డిప్యూటీ స్పీకర్ పదవికి ఎన్నిక కాగా, రఘురామ ముందుకు వారు రాలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్. ఇది ప్రజాస్వామ్యం గొప్పదనం అని పవన్ వివరించారు.

గత ప్రభుత్వంలో మనమందరం ఏదో ఒక రకంగా ఇబ్బందులు ఎదుర్కొన్నాం... గత ప్రభుత్వ హయాంలో రాజకీయాలు కలుషితం అయ్యాయి... ఎన్ని కష్టాలు ఎదురైనా మీ పోరాట పటిమ అభినందనీయం... ఉండి అసెంబ్లీ స్థానం నుంచి 56 వేలకు పైగా మెజారిటీతో మీరు అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఇప్పుడు డిప్యూటీ స్పీకర్ అయ్యారు. ఆ పదవికి వన్నె తెచ్చి, సభను గౌరవ సభగా ఉన్నత స్థానానికి చేర్చుతారని ఆశిస్తున్నాను.

క్రిమినల్ మైండ్‌సెట్‌తో ఉన్న వాళ్లను రాజకీయాల్లోకి రానివ్వకూడదు. నేర మనస్తత్వం ఉన్నవాళ్లు వ్యవస్థలను గౌరవించరు, రాజ్యాంగ విధానాలను గౌరవించరు. గతంలో రఘురామకృష్ణరాజును ఎలా బాధించారో చూశాం. అంతకుముందు, సుప్రీంకోర్టు జడ్జిలను కూడా వదల్లేదు. ఓ మోస్తరు కార్యకర్తలను కూడా వదల్లేదు. ప్రతిపక్షంలో ఎవరినీ వదల్లేదు. స్వయంగా వారి పార్టీ తరఫున ఎంపీగా ఎన్నికైన రఘురామను ఇబ్బందిపెట్టారు. విధానాల పరంగా విభేదించినందుకు శారీరకంగా, మానసికంగా వేధించారు. ఎంపీని అరెస్ట్ చేస్తారు, ఇబ్బంది పెడతారు అని అనుకున్నాం కానీ.. నాడు రఘురామపై థర్డ్ డిగ్రీ పద్ధతులు ప్రయోగించడం, బెదిరించడం దారుణం. ఆ రోజున రఘురామ పరిస్థితిపై చంద్రబాబు వెంటనే స్పందించారు. ఏం జరుగుతుందోనని నాక్కూడా భయం వేసింది. ఆయన పరిస్థితి పట్ల చాలా ఆవేదన కలిగింది.

సీఎం చంద్రబాబును సైతం ఇబ్బందులు పాలు చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో తాను సైతం ఎంతో ఆవేదన చెందానని చెప్పారు. ఆ క్రమంలోనే నాడు ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని తాము బయటకు వచ్చామని వివరించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి నిరంతర పహారా కాశామని చెప్పారు. క్రిమినల్స్ రాజ్యమేలితే ఎలా ఉంటుందో ఆ రోజున నాకు అర్థమైంది. ఓటు చీలనివ్వకూడదని నేను తీసుకున్న నిర్ణయం సరైనదేనని... ఇవాళ మిమ్మల్ని డిప్యూటీ స్పీకర్ పదవిలో చూశాక అర్థమైంది. మిమ్మల్ని ఈ పదవిలో చూస్తుంటే నాకెంతో సంతోషంగా ఉంది" అంటూ రఘురామను ఉద్దేశించి పవన్ వ్యాఖ్యానించారు. రఘురామకు మంచి సెన్స్ ఆఫ్ హ్యూమర్ ఉందని, దానిని కోల్పోవద్దని పవన్ కోరారు. అదే సమయంలో ప్రజాస్వామ్యం విలువను సైతం కాపాడాలన్నారు. చట్టసభల్లో హుందాతనం లోపించిన కారణంగానే.. మీ ఇళ్లల్లోకి వచ్చి మీ వాళ్లను తిడతాం.. రేపులు చేస్తామన్న వ్యాఖ్యలకు ఆజ్యం పడిందన్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న అపసవ్య విధానాలను ఈ సభ ద్వారా సరి చేయాలన్నారు. హోంమంత్రినే కాదు.. ఇంట్లోని ఆడవాళ్లను సైతం వదలడం లేదు.. సైకోల మాదిరిగా తయారయ్యారన్నారు. మార్పు తెస్తామని ప్రజలు మనపై అపారమైన నమ్మకముంచారని తెలిపారు. సభను నడపటంలో రఘురామ విలువలను నెలకొల్పుతారని ఆశిస్తున్నానన్నారు.

### వర్రాతో పోస్టులు పెట్టించింది తానేనని చెబితే..

# 24 గంటల్లో జగన్ అరెస్ట్

- ఆ బూతు పోస్టులు పెట్టినా కూడా..
- జగన్ పనికిమాలిన సవాళ్లు మానుకోవాలి
- మహిళలను కించపరిచిన సోషల్ సైకోలను వెనకేసుకొస్తారా?
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజం



అమరావతి (చైతన్యరథం): సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టేవారిపై చంద్రబాబు ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య స్పష్టం చేశారు. దీంతో వక్రబుద్ధి, నీచపు మనస్తత్వంతో పోస్టింగ్‌లు పెట్టేవారు.. పెట్టించేవారు గజగజ వణికిపో తున్నారన్నారు. జగన్ రెడ్డి నిర్మించుకున్న సోషల్ మీడియా అనే అబద్ధపు కోట ఒక పెద్ద బూతు ప్రపంచమని.. అది బీటలు వారుతోందన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ నీ చెల్లి షర్మిల తనపై సైతాను ముఠా సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తోంది.. ఆ ముఠాకు నీవే కదా నాయకుడివి జగన్ రెడ్డీ అని దుయ్యబట్టారు. సైతాను ముఠా నాయకుడైన నిన్ను "ఆంధ్రా లూసిఫర్" అనడంలో తప్పేముందన్నారు.

***జగన్‌కు తెలియకుండా వర్రా పోస్టులు పెడతాడా?***

సోషల్ మీడియాలో పోస్టులు పెడితే అరెస్ట్ చేస్తారా అంటూ జగన్ రెడ్డి ప్రశ్నిస్తున్నాడు. మీ చెల్లి షర్మిల, మీ తల్లి విజయమ్మ, మీ బాబాయి కూతురు సునీత మీద వర్రా రవీంద్రా రెడ్డి ఏ బూతులతో పోస్టులు పెట్టారో.. ఆ బూతులతో మీరు పోస్ట్ పెట్టండి. 24 గంటల్లో ప్రభుత్వం మిమ్మల్ని అరెస్ట్ చేసి తీరుతుంది. నీకు దమ్ముంటే...నువ్వు చెబితేనే నీ తల్లి, చెల్లెళ్లమీద వర్రా రవీంద్రారెడ్డి బూతు పోస్టులు పెట్టాడని ఒక ప్రకటన ఇవ్వు. 24 గంటల్లో నిన్ను అరెస్ట్ చేస్తారు. జగన్ రెడ్డికి తెలియకుండా ఆయన తల్లి విజయమ్మపై అసభ్యకర పోస్టులు పెట్టే ధైర్యం వర్రా రవీంద్రారెడ్డికి ఎక్కడిది? జగన్ రెడ్డికి తెలియకుండా..ఆయన చెల్లెలు షర్మిల పుట్టుకను ప్రశ్నిస్తూ వర్రా రవీంద్రారెడ్డి పోస్టులు పెడతాడా? అంత ధైర్యం ఉందా? వర్రా రవీంద్రారెడ్డికి వైసీపీకి ఏ సంబంధం లేదని చెప్పగలవా? నీకు తెలియకుండా పోస్టులు పెడితే వర్రా రవీంద్రరెడ్డి బతికి బట్టకట్టగలడా? మహిళలను కించపరిచేలా పోస్టులు పెడితే చట్టం తన పని తాను చేసుకుపోతుంది. ఈ విషయంలో మీ పార్టీ నాయకుడు విజయ బాబు హైకోర్టుకు వెళితే.. మొట్టికాయలు పడ్డాయి. మహిళలను కించపరిచేలా పోస్టులు పెడితే పోలీసులు అరెస్ట్ చేయకుండా ముద్దు పెట్టుకుంటారా అని కోర్టు ప్రశ్నించింది. న్యాయమూర్తులను కూడా అవమానించేలా పోస్టులు పెట్టారని కోర్టే చెప్పింది. దాని వెనుక ఉంది నువ్వే కదా? నీ అంగీకారం లేకుండా హైకోర్టు న్యాయమూర్తుల మీద పోస్టులు పెట్టే ధైర్యం వర్రాలాంటి ముఠాలకు ఎక్కడిదని వర్ల ప్రశ్నించారు.

***విచారణ జరిపించాలి***

సజ్జల రామకృష్ణారెడ్డి, సజ్జల భార్గవ్‌లను పెట్టుకుని జగన్ రెడ్డి సోషల్ మీడియాలో ఒక అబద్ధపు కోటను నిర్మించుకున్నాడు. చిన్న వాసుదేవరెడ్డిని అధిపతిగా నియమించి డిజిటల్ కార్పొరేషన్ ద్వారా జీతాలు కట్టబెట్టి వర్రాలాంటి వ్యక్తులతో మహిళలపట్ల అసభ్యకరమైన పోస్టులు పెట్టించింది జగన్ కాదా. డిజిటల్ కార్పొరేషన్, ఫైబర్ నెట్‌ల నుండి డబ్బులు తీసు కుంటూ.. మహిళల ఫొటోలు మార్ఫింగ్ చేస్తూ పోస్టింగ్‌లు పెటించిన చిన్న వాసుదేవరెడ్డిపై కూడా విచారణ చేపట్టాలి. డిజిటల్ కార్పొరేషన్, ఫైబర్ నెట్ నుండి ఎవరి అకౌంట్ లోకి డబ్బులు వెళ్లాయో విచారణ జరిపించాలి. పేరు ఒకరిది ఉంటే డబ్బులు వేరేవారి ఖాతాలకు వెళ్లాయి. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యలతో దుర్మార్గపు పోస్టింగ్‌లు ఇప్పుడు 85 శాతం వరకు తగ్గిపోయాయి. సభ్యసమాజాన్ని గౌరవించే వైసీపీ నేతలు సైతం.. మిమ్మల్ని, మీరు పెట్టించిన పోస్టింగ్‌లను ఛీ కొడుతున్నారు. మహిళలను కించపరిచేవారిని వెనకేసుకొస్తున్నావంటే.. నిన్ను ఏమను కోవాలి? ఇప్పటికే చాలా మంది క్షమాపణలు చెబుతున్నారు. గతంలో వాడు, వీడు అన్నవాళ్లు కూడా అన్న అంటూ వినమ్రంగా దణ్ణం పెడుతు నారు. బూతుల అరాచకం నుండి రాష్ట్రాన్ని పోలీసులు కాపాడాలి. మిగిలిన అరాచ మూకలను కూడా అరెస్ట్ చేయాలి. జగన్ రెడ్డి పనికిమాలిన సవాళ్లు చేయడం మానుకోవాలని వర్ల రామయ్య దుయ్యబట్టారు.

## ఎమ్మెల్యే చింతమనేనిపై తప్పుడు కేసులు కొట్టివేత



ఏలూరు (చైతన్యరథం): ఏలూరు జిల్లా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌పై పెట్టిన తప్పుడు కేసులను కోర్టు కొట్టివేసింది. పెదవేగి, పెదపాడు మండలాల్లో చింతమనేనిపై నమోదైన రెండు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ఏలూరు జిల్లా కోర్టు కొట్టేసింది. గత ప్రభుత్వంలో నాటి సీఎం జగన్ సూచనల మేరకు చింతమనేనిపై పలు తప్పుడు కేసుల నమోదు చేశారు. భారీగా తప్పుడు కేసులు నమోదు చేసి చింతమనేని ప్రభాకర్‌ను వేధించేందుకు అప్పటి వైసీపీ ప్రభుత్వం ఎన్నో విధాలుగా ప్రయత్నించింది. చింతమనేని ప్రభాకర్‌పై నమోదయిన తప్పుడు కేసులను కొట్టేస్తూ కోర్టు తీర్పు ఇవ్వటంతో టీడీపీ నాయకులు, చింతమనేని అభిమానుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

### సోషల్ మీడియా సైకోలకు

## మండలిలో వైసీపీ సభ్యుల మద్దతు సిగ్గుచేటు

**- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి ధ్వజం**



అమరావతి (చైతన్యరథం): సోషల్ మీడియాలో మహిళల పట్ల అసభ్య పదజాలంతో పోస్టులు పెడుతూ, ఆ కుటుంబాలను మానసిక క్షోభకు గురిచేసిన వారికి మద్దతుగా మాట్లాడటానికే వైసీపీ సభ్యులు... శాసనమండలికి రావడం సిగ్గు చేటని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దుయ్యబట్టారు. గురువారం మండలిలో సభ్యుల ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ వైసీపీ సోషల్ మీడియా సైకోల వ్యవహార శైలిని తీవ్రంగా ఖండించారు. గతంలో వైసీపీ ఎమ్మెల్యేలు..చంద్రబాబు నాయుడు కుటుంబాన్ని అవమానిస్తుంటే.. అప్పుడు సభలో సీఎం హోదాలో ఉన్న జగన్, మిగిలిన వైసీపీ సభ్యులు వెకిలి నవ్వులు నవ్వారని గుర్తు చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోం మంత్రి అనిత కుటుంబ సభ్యులతో పాటు జగన్ చెల్లిని కూడా సభ్య సమాజం తలదించుకునేలా సోషియా మీడియాలో వేధించారని తెలిపారు. అటువంటి సోషల్ మీడియా సైకోలకు మద్దతుగా పెద్దల సభకు వచ్చిన వైసీపీ సభ్యులు... నిందితులకు మద్దతుగా మండలి కార్యక్రమాలకు అంతరాయం కలిగించేలా...పోడియాన్ని చుట్టు ముట్టడం దుర్మార్గపు చర్యగా మంత్రి గొట్టిపాటి అభివర్ణించారు. ప్రజలకు ఉపయోగకరమైన ప్రశ్నలు సంధిస్తున్న సమయంలో ఎంతో విలువైన మండలి సభా సమయాన్ని వృథా చేయడాన్ని ఆయన ఆక్షేపించారు. సమాజం తల దించుకునే విధంగా ప్రవర్తిస్తున్న వైసీపీ సభ్యుల చర్యలు బాధాకరం అని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

### ఐదేళ్ల అరాచకం మరిచి

# ఐదు నెలల ప్రభుత్వంపై విమర్శలా



- వైసీపీ నేతల దివాళాకోరు విమర్శలు
- కూటమి పాలనలో సంతోషంగా ఉద్యోగులు
- మండలిలో హోం మంత్రి అనిత ఫైర్

అమరావతి (చైతన్యరథం): గత ఐదేళ్ల ప్రభుత్వ పాలనా అల్లకల్లోలం గురించి వదిలేసి ఐదు నెలల ప్రభుత్వంపై విమర్శలు చేయటం వైసీపీ నేతల దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమని హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. శాసనమండలిలో గురువారం ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్సీ కల్యాణి చేసిన వ్యాఖ్యలకు హోంమంత్రి అనిత కౌంటర్ ఇచ్చారు. గత ప్రభుత్వంలో చిరుద్యోగుల స్థాయి నుంచి ఐఏఎస్, ఐపీఎస్ స్థాయి వారి వరకూ జీతాలే సరిగా ఇవ్వలేని దుస్థితి ఉందన్నారు. డీఏ, డీఏ, సరండర్ లీవ్ లు, ఐఆర్, ఇంక్రిమెంట్లు, పీఆర్సీలు ఏవీ అందక ప్రభుత్వ ఉద్యోగుల నరకయాతన అనుభవించారన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి నెలా ఒకటో తేదీ వచ్చేసరికి జీతాలు పొందుతున్నందున ప్రభుత్వ ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఐదేళ్లు జీతాలు సక్రమంగా ఇవ్వలేకపోయిన వారు కొత్త ప్రభుత్వాన్ని పీఆర్సీల గురించి అడగడం హాస్యాస్పదం అన్నారు. సాక్షి పత్రికలో కథనాలను సభలో నిజాలుగా ప్రస్తావించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇస్తోన్న ఉచిత సిలిండర్లపై అవాస్తవాలు మాట్లాడడం మంచిది కాదు. విపక్ష సభ్యులు బడ్జెట్‌పై అవగాహనతో మాట్లాడితే బాగుంటుంది. ఏడాదికి 3 ఉచిత సిలిండర్లపై స్పష్టమైన మార్గదర్శకాలను విడుదల చేశాం. స్త్రీనిధికి రూ.3,500 కోట్లు కేటాయించినా మహిళలకు రూపాయి కూడా కేటాయించలేదనడం సబబా? సత్యాలు చెప్పి సభలో సద్విమర్శ చేస్తే ఆలోచించుకుని సరి చేసుకుంటాం. లేనిపోని అబద్ధాలు చెబితే సభా హక్కుల ఉల్లంఘన కింద వస్తుంది. బడ్జెట్ పుస్తకాలు సభ్యుల వద్ద ఉన్నాయి. చదివి నిజాలు తెలుసుకుని మాట్లాడాలి. ఉచిత సిలిండర్ల పథకానికి రూ.2500 కోట్లు.. అందులో భాగంగా మొదటి విడతగా బడ్జెట్‌లో రూ.800కోట్లు కేటాయించాం. ఒక్కొక్క సిలిండర్ కి గడువు పెట్టి మార్గదర్శకాల ప్రకారం ఉచిత సిలిండర్లకు స్పష్టంగా గైడ్ లైన్స్ ఇచ్చాం. 150 రోజుల కూటమి ప్రభుత్వ పాలనని 7నెలలని చెప్పడం తగునా? అమ్మ ఒడిని ప్రభుత్వం ఏర్పాటైన ఏడాది తర్వాత వైసీపీ ప్రభుత్వం ఇచ్చింది మరిచారా? గత ప్రభుత్వ ఆర్థిక అరాచకాలను తెలుసుకుని, లెక్కపెట్టి చక్కదిద్దుకోవడానికే ఆలస్యంగా బడ్జెట్ ప్రవేశపెట్టామని మంత్రి అనిత స్పష్టం చేశారు.

# వాళ్లవన్నీ అబద్ధాలే..

- వైసీపీ ఎమ్మెల్సీలపై మంత్రి సవిత ఫైర్



అమరావతి (చైతన్యరథం) : గత జగన్ ప్రభుత్వం చేసిన అప్పులు తీర్చుకుంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. గురువారం శాసనమండలిలో గురువారం బడ్జెట్‌పై చర్చ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వైసీపీ సభ్యులు తమ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, అబద్ధాలు వల్లెవేస్తున్నారని, అసత్యాలు మాట్లాడుతున్నారని, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు మెగా డీఎస్సీ నిర్వహణపై మొదటి సంతకం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పెన్షన్లు పెంచామని, అన్న క్యాంటీన్లు ప్రారంభించామని, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందన్నారు. గత జగన్ ప్రభుత్వం సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పి పట్టించుకోలేదన్నారు. పెన్షన్లు మూడు వేలకు పెంచుతామని చెప్పి, ఐదేళ్ల పాటు వాయిదాల పద్ధతిలో పెంచారని ఎద్దేశా చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు తమ ప్రభుత్వం తీరుస్తూ... అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతే, సంపద సృష్టిస్తోందని మంత్రి సవిత తెలిపారు.

### ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం పెంపునకు..

# నారాయణ విద్యాసంస్థల సహకారం

*పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ కూడా అందిస్తాం : మంత్రి నారాయణ హామీ*



అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతం పెంపొందించేందుకు నారాయణ విద్యాసంస్థల నుంచి పూర్తి సహకారం అందిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ హామీ ఇచ్చారు. పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ కూడా నారాయణ గ్రూప్ నుంచి అందిస్తామన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ కృతికా శుక్లా వినతి మేరకు మంత్రి నారాయణ ఈ నిర్ణయం తీసుకున్నారు. విజయవాడలోని మేరీస్ స్టెల్లా కాలేజీ ఆడిటోరియంలో గురవారం ఇంటర్ బోర్డు నిర్వహించిన వర్క్‌షాప్‌లో మంత్రి నారాయణ పాల్గొని అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ కృతికా శుక్లాతో పాటు రీజినల్ జాయింట్ డైరెక్టర్లు, ఆర్ఐవోలు, జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు, ఐదు రీజినల్ సెంటర్లలోని కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులను ఎలా చదివించాలి, ర్యాంకుల సాధనకు ప్రణాళికలు ఎలా ఉండాలి, పోటీ పరీక్షలను తట్టుకునేలా విద్యార్థుల్లో నైపుణ్యాలను ఎలా పెంపొందించాలనే అంశాలపై అధ్యాపకులకు మంత్రి నారాయణ సూచనలు చేశారు. గతేడాది ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్థులు సాధించిన మార్కులను అడిగి తెలుసుకున్న మంత్రి నారాయణ.. మార్కులు తగ్గడానికి గల కారణాలపై ఆరా తీసారు. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని, దానికి తగ్గట్లుగానే విద్యార్థులకు అవసరమైన విధంగా విద్యాబోధన చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా చూడాలన్నారు. ఈ ఏడాది ఈఏపీసెట్ రాసే విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల నుంచి కోచింగ్ మెటీరియల్ అందిస్తానని చెప్పారు. స్వతహాగా లెక్కల అధ్యాపకుడు అయిన మంత్రి నారాయణ విద్యార్థులకు లెక్కలు ఎలా బోధించాలనే దానిపై వర్క్ షాప్‌నకు హాజరైన అధ్యాపకులకు ఉదాహరణలతో వివరించారు.

# ఇబ్బంది పెట్టేలా పోస్టులు పెడితే అరెస్ట్ చేయరా

- నిందితుడి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హై కోర్టు వ్యాఖ్యలు



అమరావతి (చైతన్యరథం): సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యవహారంలో తన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ చేపట్టాలన్న నిందితుడు సత్య నీరజ్‌కుమార్ అభ్యర్థనను హైకోర్టు గురువారం తిరస్కరించింది. ఇతరులను ఇబ్బంది పెట్టేలా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడితే అరెస్టు చేయరా అని ఉన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. నిందితుడి పిటిషన్‌పై సాధారణ పద్ధతిలోనే విచారణ జరుపుతామని స్పష్టం చేసింది. తదుపరి విచారణను వారం రోజులకు వాయిదా వేసింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఆయన కుటుంబ సభ్యుల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర, అనుచిత పోస్టులు పెట్టాడనే కారణంతో తిరుపతి తూర్పు పోలీసులు నీరజ్ కుమార్‌పై కేసు నమోదు చేశారు.



# ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం 50 ఏళ్లు వెనక్కి

- అసెంబ్లీ చీఫ్ విప్ జీవీ ధ్వజం

అమరావతి (చైతన్యరథం): ఒక్కఛాన్స్ అన్న మాయ మాటలు నమ్మిన పాపానికి జగన్ 5ఏళ్ల పాలనలో రాష్ట్రం 50ఏళ్లు వెనక్కి పోయిందని అసెంబ్లీ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ధ్వజమెత్తారు. రూ. 10లక్షల 50వేల కోట్ల అప్పులు, పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు పారిపోయేలా చేయడం, ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను వంచించడం, గుంతల రోడ్లు, దోపిడీ, హత్యా రాజకీయాలు మినహా వైసీపీ ప్రభుత్వం రాష్ట్రానికి చేసిందేంటని ఆయన సూటిగా ప్రశ్నించారు. బడ్జెట్‌పై గురువారం అసెంబ్లీ వేదికగా మాట్లాడిన జీవీ ఐదేళ్ల జగన్ పాలనపై నిప్పులు చెరిగారు. వైసీపీ అన్నివిధాలుగా ధ్వంసం చేసిన రాష్ట్రాన్ని తిరిగి పునర్నిర్మించేలా కూటమి ప్రభుత్వం మంచి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిందని ప్రశంసించారు. వైసీపీ పాలనంతా కక్ష తీర్చుకోవడం, రాజకీయాలను అడ్డం పెట్టుకుని దాడులు చేయడం తప్ప మరేమీ లేదన్నారు. ఆర్థికనేరస్థులు, హంతకులు, దోపిడీదారులకు, దాడులు చేసిన వారికే పదవులు, ప్రమోషన్లు, మంత్రి యోగం కల్పించారని దుయ్యబట్టారు. అందుకే అలాంటి అరాచకవాదులు, అసమర్థులు వద్దు.. మళ్లీ సీఎం గా చంద్రబాబే కావాలని కోరుకుని ప్రజలంతా కూటమి ప్రభుత్వాన్ని అఖండ మెజారిటీతో గెలిపించారన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్ర పునర్నిర్మాణం కోసం, రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ చేయడానికి విజన్-2047 డాక్యుమెంట్ రూపొందిస్తున్నారన్నారు. వైసీపీ పాలనలో ఎక్కడ చూసినా గుంతల రోడ్లు తప్ప సాధించింది ఏంటో చెప్పాలన్నారు. 5ఏళ్ల లో ఒక్కటైనా కొత్త రోడ్డు వేశారా అని నిలదీశారు. 2014-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వంలో రాష్ట్రమంతా చక్కగా వేసిన రోడ్లను నాశనం చేశారని దుయ్య బట్టారు. ఇప్పుడు మళ్లీ ఆ గుంటలన్నీ పూడ్చడానికి ఈ బడ్జెట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.600కోట్లు ఇచ్చారన్నారు. అవసరమైతే ఇంకా రూ.300కోట్లు ఇస్తామన్నారు. చెత్త మీద పన్ను వేసిన ఏకైక చెత్తప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు. అలా చెత్త మీద పన్ను వేసిన ప్రభుత్వం.. లక్షల మెట్రిక్ టన్నుల చెత్త ప్రతి పట్టణంలో గుట్టలుగా పేరుకుపోతే ఏం చేసిందని ప్రశ్నించారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ చెత్తపన్నును రద్దు చేయడంతో పాటు వాళ్లు పోగుచేసిన చెత్తను కూడా ఎత్తిపోయాల్సిన బాధ్యత తీసుకోవాల్సి వచ్చిందన్నారు. ఉద్యోగాలని చెప్పి వాలంటీర్ల ఉద్యోగాలు ఇచ్చిన యువతను మోసం చేశారన్నారు. డిగ్రీ, పీజీ చేసిన వాళ్లను కూడా కేవలం రూ.5వేలు ఇచ్చి వెట్టి చాకిరీ చేయించారన్నారు. ఇదేనా వాళ్లిచ్చిన ఉద్యోగాలని ప్రశ్నించారు. అలాంటి పరిస్థితుల్లో మళ్లీ 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఒకప్పుడు అమలు చేసిన ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానాన్ని కూటమి ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా మార్చిందన్నారు. ఎవరైనా పరిశ్రమలు పెడతామంటే వారికి కావాల్సిన భూ కేటాయింపులు మొదలు అనుమతులన్నీ శరవేగంగా ఇస్తున్నారన్నారు. 2014-19 మధ్య సీఎం చంద్రబాబు ఏపీని ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే మొదటి స్థానంలో నిలిపారని,లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేలా చేశారన్నారు. కానీ జగన్ పాలనలో మొత్తం నాశనం చేశారన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాజకీయ కక్ష సాధింపు, హత్యలు, ఘోరాలకు రాష్ట్రాన్ని వేదికగా చేశారన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం సొంత బాబాయిని హత్య చేసిన హంతకులకు ఎంపీ సీట్లు ఇచ్చి ప్రమోషన్ ఇస్తారా అని అని నిలదీశారు.మాజీ ముఖ్యమంత్రి ఇంటిపై దాడులకు వెళ్లిన వారికి మంత్రి పదవి ఇచ్చి ప్రోత్సహిస్తారా అని ప్రశ్నించారు. నాటి రాక్షస పాలనలో ఎవరెక్కువ అరాచకాలు చేస్తే వారికి ప్రమోషన్లు, మంత్రి పదవులు ఇచ్చారన్నారు. దళితులను హత్యచేసి డోర్ డెలివరీ చేసిన వారికి సైతం పదవులిస్తారా అని విస్మయం వ్యక్తం చేశారు. అలాంటి పరిస్థితుల్లో తరలిపోయిన కంపెనీలను తిరిగి రాష్ట్రానికి తీసుకుని వస్తున్న, దేశవిదేశాల సంస్థలను రప్పించేలా కృషి చేస్తున్న మంత్రి లోకేష్‌కు అభినందనలు తెలుపుతున్నానన్నారు. ఆ కృషికి ఫలితంగానే విశాఖలో టీసీఎస్, లూలూ గ్రూప్ వంటి సంస్థలు వస్తున్నాయన్నారు. సుపరిపాలన, ఉద్యోగ ఉపాధి అవకాశాల దిశగా కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తోందన్నారు. ప్రతిరైతు ఆనందంగా ఉండాలని, రాష్ట్ర వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతుల తలసరి ఆదాయంలో దేశంలోనే రాష్ట్రాన్ని నంబర్-1గా మార్చడానికి కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలు ఫలించి అమరావతి, పోలవరానికి నిధులు సాధించుకున్నామన్నారు.

# భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి

◆ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆకాంక్ష

◆పవర్ లిఫ్టింగ్ విజేత గొట్టే సురేష్‌ను అభినందించిన ఎమ్మెల్యే



జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణంలో లిటిల్ ఏంజిల్స్ స్కూల్ నందు ఇటీవల అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో జగ్గయ్యపేట పట్టణం 22వ వార్డు కౌన్సిలర్ గొట్టే నాగరాజు కుమారుడు సురేష్ పవర్ లిఫ్టింగ్ జూనియర్స్ బాడీ వెయిట్ 93 కేజీల విభాగంలో మొదటి బహుమతి గోల్డ్ మెడల్‌ను కైవసం చేసుకుని డిసెంబర్ నెలలో 8,9,10,11 తేదీలలో హైదరాబాద్‌లో జరగనున్న సౌత్ ఇండియా పోటీలకు సెలెక్ట్ కావడం అభినందనీయని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వ్యాఖ్యానించారు. జగ్గయ్యపేట పట్టణంలో విశ్వభారతి డిగ్రీ కళాశాలలో బీ.కాం ఫస్ట్ ఇయర్ చదువుతున్న సురేష్... కృష్ణ యూనివర్సిటీలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బాడీ వెయిట్ 93 కేజీల విభాగంలో కూడా ఫస్ట్ ప్లేస్ గోల్డ్ మెడల్ ను సాధించాడు. ఈ సందర్భంగా సురేష్ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, శ్రీరాం చిన్నబాబుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య,చిన్నబాబు సురేష్‌ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు, పట్టణానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా సురేష్ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యకి, చిన్నబాబుకి, అమరావతి పవర్ లిఫ్టింగ్ స్టేట్ అసోసియేషన్ సెక్రెటరీ దొడ్డ దినేష్, ఐ.జిమ్ కోచ్ ఎస్ కొండకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గిరిజనుల పట్ల దుర్మార్గంగా వ్యవహరించిన జగన్‌రెడ్డి

◆టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.ధారు నాయక్ విమర్శ



అమరావతి (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వంలో గిరిజన పుత్రులు అభివృద్ధి శూన్యమని, గిరిజన తాండలలో వైసీపీ ప్రభుత్వం రోడ్ల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని టీడీపీ రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షుడు ఎం. ధారునాయక్ వ్యాఖ్యానించారు. నాడు గిరిజన ప్రాంతాల్లో సరైన రోడ్లు లేక గిరిజనులు అత్యవసర పరిస్థితుల్లో డోలీలు కట్టుకొని కొండలు, గుట్టలు దాటల్సి వచ్చేదన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిపుత్రుల అభివృద్ధికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ మేరకు గురువారం అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ధారునాయక్ మాట్లాడుతూ... గిరిజన తండాల్లో సరైన రహదారి నోచుకోని గ్రామాలకు కచ్చా రోడ్ల స్థానంలో తారు రోడ్లు నిర్మించనుందని, 2014 - 2019 మధ్య జరిగిన ఒప్పందాలకు అనుగుణంగా నేడు కూటమి ప్రభుత్వం తండాల్లో పెద్దఎత్తున రోడ్లను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన ఆదివాసి గర్భిణీ వసతి గృహాల పునరుద్దరణ, గిరిజన తాండలలో డోలి మోతలు కనిపించకూడదనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్ని అవసరమైతే అన్నిచోట్లా ఫీడర్ అంబులెన్స్ లను ఏర్పాటు చేశారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో గిరిజనుల మీద దాడులు, దౌర్జన్యాలు, హత్యలు తప్ప... అభివృద్ధి అనే జాడే లేకుండా పోయిందన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి సిఎం చంద్రబాబునాయుడు గిరిజన పంచాయితీలో అభివృద్ధికి, గిరిజన యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలు కోసం నైపుణ్య శిక్షణ ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధి ఆసరాగా ఉంటున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్ రెడ్డి కబ్జాలు చేయటం, దోచుకొని, దాచుకోవటం తప్ప ఏరోజు కూడా గిరిజన సమస్యలు మీద ఒక్కసారి కూడా గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయలేదన్నారు. గిరిజన అభివృద్ధికి బాటలు వేస్తూ ప్రభుత్వం తగిన ప్రణాళికలు రూపొందించి గిరిజనలను ఆదుకోవాలన్నారు.

# సభ్యత్వ నమోదులో ధర్మవరం ముందుండాలి

◆నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త దీనిని బాధ్యతగా తీసుకోవాలి

◆పార్టీ శ్రేణులకు ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ దిశా నిర్దేశం



ధర్మవరం (చైతన్యరథం): సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గం ముందుండాలని.. తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, ఇతర నాయకులతో శ్రీరామ్ సమావేశం నిర్వహించారు. ప్రాంతాల వారిగా సభ్యత్వ నమోదు ఇప్పటి వరకు ఎంతమేర జరిగిందన్నది అడిగి తెలుసుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో తక్కువగా ఉండటానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నో పోరాటాలు చేసిన తర్వాత అధికారంలోకి వచ్చిందని.. ఇప్పటికే మన బలం ఏంటన్నది దేశమంతా తెలిసిందన్నారు. ఇలాంటి సమయంలో కార్యకర్తలకు అండగా ఉండటానికి పార్టీని మరింత క్రమ శిక్షణతో నడిపించేందుకు సభ్యత్వ నమోదు చాలా కీలకం అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ దీనిని బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కేవలం వంద రూపాయలు చెల్లిస్తే సభ్యత్వ నమోదు చేయించుకోవచ్చని.. దీని వలన 5లక్షల వరకు బీమా సౌకర్యం ఉంటుందన్నారు. అలాగే ఎవరైనా చనిపోతే మట్టి ఖర్చులకు 10వేలు, కుటుంబ పెద్దకు ఏమైనా జరిగితే వారింట్లో పిల్లల చదువులు, ఉద్యోగాల బాధ్యత ఎన్టీఆర్ ట్రస్టు తీసుకుంటుందన్నారు. భవిష్యత్ లో ఏవైనా పదవులు ఇవ్వాలన్నా.. వారికి తగిన గుర్తింపు ఉండాలన్నా పార్టీ సభ్యత్వ నమోదు ఉంటేనే సాధ్యమవుతుందన్నారు. ఇలాంటి విషయాల్ని క్షేత్రస్థాయిలో వివరించి.. మన పార్టీ పై సానుకూలంగా ఉన్న వారితో సభ్యత్వ నమోదు చేయించాలని శ్రీరామ్ సూచించారు.

# మధుమేహ మహమ్మారిని తరిమికొట్టాలి

◆ఏపీఐడీసీఎల్ ఛైర్మన్ డేగల ప్రభాకర్ పిలుపు

గుంటూరు (చైతన్యరథం): మధుమేహ మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏపీఐడీసీఎల్ ఛైర్మన్ డేగల ప్రభాకర్ పిలుపునిచ్చారు. వరల్డ్ డయాబెటిక్ డే సందర్భంగా గురువారం గుంటూరు నగరంలో గుంటూరు జిల్లా ల్యాబ్ అండ్ ఎక్సరే ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో దయాబెటిక్స్ పై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఐడీసీఎల్ ఛైర్మన్ డేగల ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రజలకు షుగర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించడం కోసం ర్యాలీ నిర్వహించడం అభినందనీయమన్నారు. మధుమేహ మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మధుమేహ నివారణ కోసం యోగా వ్యాయామం, ఉదయపు నడక చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా.కె విజయలక్ష్మి అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.







# బ్రహ్మోస్ ఏరోస్పేస్‌ను సందర్శించిన విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్

తిరువనంతపురం /విజయవాడ (చైతన్యరథం): స్టాండింగ్ కమిటీ ఆన్ డిఫెన్స్ స్టడీ టూర్‌లో భాగంగా విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ తిరువనంతపురంలోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ ను గురువారం సందర్శించారు. అనంతరం స్టాండింగ్ కమిటీ ఆన్ డిఫెన్స్ ఛైర్మన్ రాధ మోహన్‌సింగ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. రక్షణ రంగంలో అభివృద్ధి కోసం బ్రహ్మోస్ వంటి సంస్థలను మరింతగా ప్రోత్సహించడంతో పాటు కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధి చేయడం దేశ భద్రతకు ఎంతో అవసరమని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు.

**సదరన్ ఎయిర్ కమాండ్ హెడ్ క్వార్టర్స్ సందర్శన**

స్టాండింగ్ కమిటీ ఆన్ డిఫెన్స్ స్టడీ టూర్‌లో భాగంగా ఎంపి కేశినేని శివనాథ్ సదరన్ ఎయిర్ కమాండ్ హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించారు. అనంతరం స్టాండింగ్ కమిటీ ఆన్ డిఫెన్స్ ఛైర్మన్ రాధ మోహన్ సింగ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, వైమానిక దళ అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.



# పోసాని కృష్ణ మురళిపై ఫిర్యాదు

వినుకొండ (చైతన్యరథం): సినీ నటుడు పోసాని కృష్ణ మురళీ టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్ నాయుడుపై చేసిన అనుచిత, అవహేళన చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినుకొండ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పటాన్ అయూబ్ ఖాన్ గురువారం వినుకొండ పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ శోభన్ బాబుకు వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పోసాని కృష్ణ మురళీ టీవీ-5 ఛానల్‌పై నిరాధారమైన ఆరోపణలు చేయడమే కాకుండా బిఆర్ నాయుడుపై వ్యక్తిగతమైన దూషణలకు పాల్పడడం, టీవీ5 కుక్క సన్యాసి అని అనుచితంగా దూషించడం అమానుషమని పేర్కొన్నారు. ఈనెల 12న సాక్షి మీడియా లైవ్ ప్రసారం ద్వారా పోసాని కృష్ణ మురళీ చేసిన వ్యాఖ్యలు చట్ట విరుద్ధమని, తిరుమల తిరుపతి దేవస్థానం, టీవీ5పై నిందిస్తూ మాట్లాడటం మీడియా ద్వారా ప్రసారమై మరింత వ్యాప్తిచెంది నిరాధారమైన ఆరోపణలు వివాదాస్పదంగా మారాయన్నారు. పోసాని కృష్ణ మురళీ చేసిన అనుచితమైన వ్యాఖ్యలు టీటీడీ యొక్క పవిత్రతను దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. ఈ వ్యాఖ్యలు బి.ఆర్ నాయుడు ప్రతిష్టతను మంటగలిపే విధంగా ఉన్నాయని, దీన్ని పరిగణంలో తీసుకొని నిందితుడు పోసాని కృష్ణ మురళీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అయూబ్ ఖాన్ ఫిర్యాదుల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు సౌదాగర్ జానీ బాషా, గట్టుపల్లి శ్రీనివాసరావు, పివి సురేష్‌బాబు, పువ్వాడ కృష్ణ, అజీజు, పొట్లపాటి సాహెబా, వీరగంధం ప్రశాంత, కంచుమటి తీరూపాలు.. పూనదల నరసింహారావ్, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పోకిరీల ఆటలు కట్టించండి

◆పోలీసులకు సూచించిన టీడీపీ ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు (చైతన్యరథం): నగర రోడ్లపై కొంతమంది పోకిరీలు ఇష్టానుసారం బైక్ రేస్లతో ప్రజలను గాయపరుస్తున్నారని, ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి పోలీసులకు సూచించారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున జిల్లా పోలీసు అధికారులతో చరవానితో మాట్లాడిన ఆమె... పశ్చిమ నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో బైక్ రేసింగ్‌లు జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, దీంతో ప్రజలు ప్రజలు పెద్దఎత్తున గాయాలు పాలవుతున్నారని అన్నారు. ఇది ఏ మాత్రం సహించేది కాదని, బైక్ రేస్‌లతో ప్రజలు ఇబ్బందులే కాక గాయాల పాలవుతున్నారని బైక్ రేస్ లపై ఉక్కుపాదం మోపాలని ఎమ్మెల్యే గళ్లా మాధవి ఆదేశించారు.



